RNI. TGTEL/25/A1665

నిత్యం నిఘా
తెలుగు దినపత్రిక

బూర నగేష్ గౌడ్
ఎడిటర్

మండలాలవారీగా
విలేకరులు కావలెను
సీనియర్లకు ప్రాధాన్యత
ఐడి కార్డు, ట్యాగ్, లోగో, వెహికల్ స్టిక్కర్స్ ఇవ్వబడును
ఆసక్తి, అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు
94419 74025
మూసివేయలేని కన్ను - నిత్యం నిఘా

www.nityamnigha.com
RNI. TGTEL/25/A1665

నిత్యం నిఘా
తెలుగు దినపత్రిక

NITYAM NIGHA TELUGU DAILY
మూసివేయలేని కన్ను - నిత్యం నిఘా

Published From : Warangal
Circulated at : Telangana All Districts



వరంగల్ | సంపుటి 2 | సంచిక 94 | ఎడిటర్ - బూర నగేష్ గౌడ్ | సోమవారం | 05.10.2026 | పేజీలు : 8

ఎర్రుపాలెంలో భట్టి కాన్వాయ్ అడ్డగింత

- నిత్యం తీవ్ర ఇబ్బందులు పడుతున్నామంటూ ఉప ముఖ్యమంత్రి ముందు స్థానికుల ఆవేదన.
- స్థానికులతో కలిసి కాలనీలో నడిచి సమస్యలను అడిగి తెలుసుకున్న భట్టి.
- మౌలిక వసతుల కల్పనకు పక్కా చర్యలు తీసుకుంటామని ప్రజలకు భరోసా.

2



భవిష్యత్తులో తెలంగాణకు బీసీ సీఎం.. టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్

- శంషాబాద్ వేదికగా భవిష్యత్ రాజకీయాలపై పీసీసీ చీఫ్ హాట్ కామెంట్స్
- బీసీల హక్కులు, కులగణన కోసం పార్టీ గట్టిగా నిలబడుతుందని స్పష్టీకరణ.
- త్వరలో జరగబోయే క్యాబినెట్ విస్తరణ, ఎమ్మెల్సీ, చైర్మన్ పదవుల్లో బీసీలకు తగిన ప్రాధాన్యం.

2



సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై విజిలెన్స్ విచారణ..
కేరళలో పాత కేసు రీఓపెన్

- 2006లో మలేషియన్ ఇంజనీర్ ఆత్మహత్య కేసులో తిరిగి దర్యాప్తుకు ఉత్తర్వులు
- నాటి విచారణపై బాహ్య ఒత్తిళ్లు వచ్చాయన్న ఆరోపణల నేపథ్యంలో తాజా చర్యలు
- కాంగ్రెస్ నేత వేసిన పిటిషన్ ఆధారంగా కేరళ హోంమంత్రి ఆదేశాలు
- పాత కేసు ఫైళ్లను తెప్పించి సమగ్ర దర్యాప్తు చేపట్టనున్న విజిలెన్స్ బృందం

2



ఫ్లైఓవర్ల స్థానంలో
ఒకే కారిడార్!
కేబీఆర్ పార్క్ చుట్టూ హెచ్-సిటి ప్లాన్‌లో భారీ మార్పు..

కేబీఆర్ పార్క్ చుట్టూ మౌలిక సదుపాయాల ప్రణాళికలో మార్పు

బహుళ ఫ్లైఓవర్ల స్థానంలో ఒకే భారీ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం

పంజాగుట్ట ఎన్ఎఫ్‌సీఎల్ జంక్షన్ నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వరకు కారిడార్

కొత్త ప్రతిపాదనకు సూత్రప్రాయంగా ఆమోదం తెలిపిన జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ

ఐటీ కారిడార్ వైపు సిగ్నల్ ఫ్రీ ప్రయాణం కల్పించడమే లక్ష్యం

నిత్యం నిఘా, హైదరాబాద్ : హైదరాబాద్ నగరంలోని కేబీఆర్ నేషనల్ పార్క్ చుట్టూ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టాలనుకున్న హెచ్-సిటి (హైదరాబాద్ క్రియేటివ్, టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్) ఇన్‌ఫ్రా ప్రాజెక్టులో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) కీలక మార్పులు చేసింది. గతంలో ప్రతిపాదించిన పలు ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌ల స్థానంలో ఒకే భారీ ఎలివేటెడ్ కారిడార్‌ను నిర్మించాలని నిర్ణయించింది. పంజాగుట్ట-బంజారాహిల్స్ నుంచి జూబ్లీహిల్స్ వైపు రవాణా సౌకర్యాన్ని మరింత సులభతరం చేయడమే లక్ష్యంగా ఈ కొత్త ప్రతిపాదనను ముందుకు తెచ్చింది. ఈ సవరించిన ప్రతిపాదనకు జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలిపింది. మెట్రోపాలిటన్ ఏరియా, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఎలివేటెడ్ కారిడార్ కోసం కొత్త డిజైన్లు, వ్యయ అంచనాలను సిద్ధం చేయాలని అధికారులను కమిటీ ఆదేశించింది...

2



కేటీఆర్‌కు మరో అంతర్జాతీయ గౌరవం..
కాలిఫోర్నియా హెల్త్ ఫెస్ట్‌కు ఆహ్వానం

- యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా వేదిక : యూసీ శాన్ డియాగోలో అక్టోబర్ 30న సదస్సు నిర్వహణ.
- హెల్త్‌కేర్‌లో సరికొత్త టెక్నాలజీ : AI, డిజిటల్ హెల్త్, పర్సనలైజ్డ్ మెడిసిన్ అంశాలపై ప్రపంచ నిపుణులతో కలిసి ఆలోచనలు పంచుకోనున్న కేటీఆర్.
- ఆవిష్కరణలకు పెద్దపీట : వైద్య రంగంలో వస్తున్న సాంకేతిక విప్లవంపై కీలక ప్రసంగం చేయనున్న కేటీఆర్ .

నిత్యం నిఘా, డెస్క్ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మరో అంతర్జాతీయ ఆహ్వానం అందింది. అమెరికాలోని కాలిఫోర్నియాలో నిర్వహించనున్న TALHealth-Fest 2026కు విశిష్ట అతిథిగా ఆహ్వానం వచ్చింది. అక్టోబర్ 30న యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా శాన్ డియాగో (UC San Diego)లో జరగనున్న అంతర్జాతీయ ఆరోగ్య సదస్సుకు కేటీఆర్‌ను ఆహ్వానించినట్లు నిర్వాహకులు తెలిపారు.....

2



మెడికవర్ హాస్పిటల్ ఎదుట
ఫ్లెక్సీల కలకలం

- రేవంత్ ఫ్యామిలీ పెట్టుబడుల వల్లే అక్రమాస్తులు సమకూరాయంటూ బీఆర్ఎస్ నేత క్రిశాంక్ ఆధారాలు బయట పెట్టిన నేపథ్యంలో ఈ ఫ్లెక్సీ ఏర్పాటు కలకలం
- ఇద్దరిని అరెస్ట్ చేసిన పోలీసులు
- మరో ఆరుగురి కోసం గాలింపు

2



మైనింగ్ ముప్పు నుంచి
రామప్పను రక్షించండి

- ఓపెన్‌కాస్ట్ మైనింగ్ నుంచి రామప్పను రక్షించండి
- రామప్ప ఆలయం, చెరువును బొగ్గు తవ్వకాలకు బలిపెట్టొద్దు
- చారిత్రక సంపదను కాపాడాలని వేడుకోలు
- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ వినతి

2



ఎమ్మెల్యే వేధిస్తున్నాడని..
దళిత సర్పంచ్ ఆత్మహత్యాయత్నం

- అభివృద్ధిపై ప్రశ్నించి-నందుకు మేడిపల్లి సత్యం తనపై తప్పుడు కేసులు పెట్టించాడని ఆవేదన
- అంబేద్కర్ విగ్రహం వద్ద పురుగుమందు తాగిన సర్పంచ్ మల్యాల వినయ్‌సాగర్
- కరీంనగర్ జిల్లా కొండాయపల్లిలో ఘటన

2



గ్యారెంటీలకు గోరీ కట్టిన రేవంత్ రెడ్డి - హరీష్ రావు

- కన్నెపల్లిలో కట్క ఒత్తితే మల్లన్నసాగర్‌లో నీళ్లు దుంకుతయ్
- గోదావరి నీళ్లు ఎత్తలేని దుస్థితిలో కాంగ్రెస్ సర్కార్
- బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత హరీశ్‌రావు ధ్వజం

నిత్యం నిఘా, గజ్వేల్ : 'నల్లమల పులి అని చెప్పుకొంటున్న రేవంత్‌రెడ్డి.. నువ్వు పులివి కాదు.. రంగులు మార్చే ఊసరవెల్లివి' అని బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత హరీశ్‌రావు అన్నారు. అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చిన రేవంత్‌రెడ్డి గ్యారెంటీలకు గోరీలు కట్టి, బాండ్ పేపర్లను బొంద పెట్టిండని విమర్శించారు. ఆదివారం సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని వంద మందికి డ్రిల్లింగ్ మెషిన్లను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు అలీ మస్కత్ సౌజన్యంతో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. తెలంగాణలో కాలం తెచ్చిన కరువు కాదని.. కాంగ్రెస్ తెచ్చిన కరువని మండిపడ్డారు. కేసీఆర్ రైతుల సాగునీటి కష్టాలు తీర్చేందుకు కొండపోచమ్మ, మల్లన్నసాగర్ ప్రాజెక్టులు, చెక్‌డ్యామ్‌లు నిర్మించి కాలువల ద్వారా ప్రతి ఎకరాకూ నీళ్లు అందించిన విషయాన్ని గుర్తుచేశారు. ....

2



మైనింగ్ ముప్పు నుంచి రామప్పను రక్షించండి

మొదటిపేజీ తరువాయి.. ప్రపంచ వారసత్వ కట్టడం రామప్పను సింగరేణి ఓపెన్‌కాస్ట్ మైనింగ్ నుంచి రక్షించాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ కోరింది. తెలంగాణ నుంచి ఉన్న ఒకే ఒక యునెస్కో గుర్తింపు నిర్మాణాన్ని కాపాడకపోతే భవిష్యత్ తరాలు క్షమించవని విజ్ఞప్తి చేసింది. ఆదివారం హైదరాబాద్‌లో కేంద్ర మంత్రిని కలిసి రామప్ప ఆలయ ప్రాముఖ్యత, చారిత్రక ప్రాధాన్యత, యునెస్కో గుర్తింపు నేపథ్యం తదితర అంశాలను కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ప్రతినిధులు వివరించారు. రామప్ప గుడిని, 3 టీఎంసీల నీటి నిలువ ఉండే రామప్ప చెరువును సింగరేణి ఓపెన్‌కాస్ట్ తవ్వకాల కోసం బలిపెట్టొద్దని కోరారు. శిల్పకళా విశ్వవిద్యాలయంగా భాసిల్లిన రామప్పకు ఓపెన్‌కాస్ట్ మైనింగ్ వల్ల తీవ్ర ముప్పు పొంచి ఉన్నదని ఆధారాలతో సహా వివరించారు. కేంద్రం కలుగజేసుకొని రామప్పను రక్షించాలని కోరారు. కేంద్రమంత్రిని కలిసిన వారిలో ప్రొఫెసర్ పాండు రంగారావు, వరంగల్ మాజీ మేయర్ టీ రాజేశ్వర్‌రావు, నరహరి వేణుగోపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

కేటీఆర్‌కు మరో అంతర్జాతీయ గౌరవం..
కాలిఫోర్నియా హెల్త్ ఫెస్ట్‌కు ఆహ్వానం

మొదటిపేజీ తరువాయి.. టచ్-ఎ-లైఫ్ ఫౌండేషన్ సీఈవో సాయి గుండవెల్లి కేటీఆర్‌కు ప్రత్యేక ఆహ్వానం పంపినట్లు పేర్కొన్నారు. ఆరోగ్య రంగంలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, భవిష్యత్ వైద్య విధానాలు, ఆవిష్కరణలపై సదస్సులో విస్తృతంగా చర్చించనున్నారు. సదస్సులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI), డిజిటల్ హెల్త్, పర్సనలైజ్డ్ మెడిసిన్, మెడికల్ టూరిజం తదితర అంశాలపై అంతర్జాతీయ నిపుణులు చర్చించనున్నారు. వైద్యం, సాంకేతికత, ఆవిష్కరణల రంగాల్లో చోటుచేసుకుంటున్న మార్పులపై వివిధ దేశాలకు చెందిన ప్రముఖులు తమ అభిప్రాయాలను పంచుకోనున్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ కూడా ఆరోగ్య రంగంలో సాంకేతికత వినియోగం, ఆవిష్కరణలు, డిజిటల్ హెల్త్ తదితర అంశాలపై తన ఆలోచనలను అంతర్జాతీయ వేదికపై పంచుకోనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.

ఎర్రుపాలెంలో భట్టి కాన్వాయ్ అడ్డగింత

మొదటిపేజీ తరువాయి.. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు వెళ్తున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార కాన్వాయ్‌ని ఎర్రుపాలెం ఎన్టీఆర్ కాలనీ వాసులు ఆదివారం అడ్డుకున్నారు. కాలనీలో రోడ్లు, మౌలిక వసతులు అధ్వానంగా ఉన్నాయని, దీంతో నిత్యం ఇబ్బందులు పడుతున్నామని ఏకరువు పెట్టారు. తమ సమస్యలను వెంటనే పరిషరించాలని కోరుతూ నిరసన తెలిపారు. భట్టి విక్రమార కారు దిగి వారితో మాట్లాడారు. అనంతరం వారితో కలిసి కాలనీలో నడుచుకుంటూ వెళ్లి రోడ్లు, ఇతర మౌలిక వసతుల గురించి తెలుసుకుని, వాటి పరిషారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎర్రుపాలెం మండలంలో మొత్తం రూ.12.89 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు భట్టి విక్రమార శంకుస్థాపన చేశారు.

ఎమ్మెల్యే వేధిస్తున్నాడని..
దళిత సర్పంచ్ ఆత్మహత్యాయత్నం



మొదటిపేజీ తరువాయి.. కరీంనగర్ జిల్లా గంగాధర మండలం కొండాయపల్లి సర్పంచ్ మల్యాల తిరుపతి అలియాస్ వినయ్‌సాగర్ ఆత్మహత్యకు యత్నించాడు. ఈ ఘటన జిల్లాలో కలకలం రేపింది. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అక్రమ కేసులు పెట్టించి వేధిస్తున్నాడని, గంగాధర మండల కాంగ్రెస్ సర్పంచులు సైతం తనను అవమానాలకు గురిచేస్తున్నారంటూ మనస్తాపంతో ఆదివారం మధురానగర్ చౌరస్తాలోని అంబేదర్ విగ్రహం వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. బీజేపీ నాయకులు, స్థానికులు సర్పంచ్‌ను అడ్డుకుని కరీంనగర్‌లోని సివిల్ హాస్పిటల్‌కు తరలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కొండాయపల్లి గ్రామ అభివృద్ధిపై, గ్రామానికి ఆర్టీసీ బస్సు కోసం సోషల్ మీడియాలో ప్రశ్నించినందుకు ఎమ్మెల్యే సత్యం తనపై అక్రమ కేసులు పెట్టించాడని, గంజాయి కేసు పెట్టిస్తామని ఎమ్మెల్యే అనుచరులు బెదిరిస్తున్నారని వాపోయాడు. కేసు నమోదైనట్లు గంగాధర పోలీస్ స్టేషన్ నుంచి ఫోన్ వచ్చినట్లు ఆవేదన వ్యక్తంచేశాడు. గంగాధర మండల సర్పంచుల వాట్సాప్ గ్రూపులో కాంగ్రెస్ సర్పంచులు అవమానకరంగా మాట్లాడారని, కొండాయపల్లి ప్రభుత్వ భూమి విషయంతో రూ.3 లక్షలు, గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం రూ.50 వేలు డిమాండ్ చేసినట్లు తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నట్లు తెలిపాడు. ఈ పరిస్థితికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సర్పంచులు బాధ్యులని పేర్కొన్నాడు.

ఫ్లైఓవర్ల స్థానంలో ఒకే కారిడార్!
కేబీఆర్ పార్క్ చుట్టూ హెచ్-సిటి ప్లాన్‌లో భారీ మార్పు..

మొదటిపేజీ తరువాయి..

కొత్త ప్రణాళిక ఇదే..

తాజా ప్రతిపాదన ప్రకారం, పంజాగుట్ట సమీపంలోని ఎన్ఎఫ్‌సీఎల్ జంక్షన్ నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ ప్రాంతం వరకు సుమారు 4 కిలోమీటర్ల పొడవున ఆరు లేన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తారు. దీని ద్వారా జూబ్లీహిల్స్, హైటెక్ సిటీ-మాదాపూర్ ఐటీ కారిడార్ వైపు వాహనదారులు ఎలాంటి సిగ్నల్స్ లేకుండా వేగంగా ప్రయాణించేందుకు వీలు కలుగుతుంది.

ప్రణాళిక మార్పునకు కారణాలు

కేబీఆర్ పార్క్ చుట్టూ హెచ్-సిటి ప్రాజెక్టులో ఇది ఒక ప్రధానమైన మార్పు. గతంలో పార్క్ చుట్టూ ఉన్న కీలక జంక్షన్ల వద్ద జీహెచ్ఎంసీ పలు స్టీల్ ఫ్లైఓవర్లు, డైరెక్షనల్ అండర్‌పాస్‌లను నిర్మించాలని ప్లాన్ చేసింది. ప్యాకేజీ I, II కింద అంచనా వ్యయం మొదట రూ. 826 కోట్లు కాగా, తర్వాత అది రూ. 1,090 కోట్లకు పెరిగింది. అయితే, ఈ ఏడాది ఆగస్టులో కేబీఆర్ పార్క్ చుట్టూ క్లాక్‌వైజ్ వన్‌వే ట్రాఫిక్ విధానాన్ని ప్రవేశపెట్టారు. నిర్మాణ పనుల కోసం తాత్కాలికంగా మొదలుపెట్టిన ఈ విధానం వల్ల ట్రాఫిక్ కదలికలు మెరుగుపడినట్లు అధికారులు గుర్తించారు. దీంతో, తొలుత ప్రతిపాదించిన అన్ని గ్రేడ్ సెపరేటర్లు అవసరమా అనే దానిపై పునరాలోచనలో పడ్డారు. దీనికి తోడు, పాత ప్రాజెక్టుకు పర్యావరణ, న్యాయపరమైన చిక్కు లు కూడా ఎదురయ్యాయి. కేబీఆర్ పార్క్ ఎకో-సెన్సిటివ్ జోన్ పరిధిలో చెట్ల నరికివేత, తరలింపుపై స్టే రావడంతో పనులు నిలిచిపో యాయి. ఈ నేపథ్యంలోనే జీహెచ్ ఎంసీ తన ప్రణాళికను సవరించింది. ప్రస్తుతానికి స్టాం డింగ్ కమిటీ ఆమోదం తెలిపినప్పటికీ, ఇది తుది నిర్మాణ ప్రణాళిక కాదు. దీనికి సంబంధించిన పూర్తి స్థాయి ఇంజనీరింగ్ డిజైన్లు, సవరించిన వ్యయ అంచనాలు ఇంకా సిద్ధం కావాల్సి ఉంది. అనంతరం ఈ ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వ ఆమోదం కోసం పంపి, ఈపీసీ కమిటీ, జీహెచ్ఎంసీ జనరల్ బాడీ ముందు ఉంచుతారు. ఈ మార్పులతో హైదరాబాద్ లోని అతిపెద్ద రోడ్డు ఇన్‌ఫ్రా ప్రాజెక్టులలో ఒకటైన హెచ్-సిటీ స్వరూపం గణనీయంగా మారనుంది.

మెడికవర్ హాస్పిటల్ ఎదుట ఫ్లెక్సీల కలకలం

మొదటిపేజీ తరువాయి.. సికింద్రాబాద్ మెడికవర్ హాస్పిటల్ ముందు ఆదివారం ఉదయం వెలిసిన ఫ్లెక్సీలు కలకలం రేపాయి. మెడికవర్ హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఉన్న డాక్టర్ శరత్ రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అల్లుడు సత్యనారాయణరెడ్డి డైరెక్టర్‌గా ఉన్న మ్యాక్స్ బీన్ ఫార్మాలో భాగస్వామిగా ఉన్నారని బీఆర్ ఎస్ నాయకులు కొద్ది రోజుల క్రితం ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. మెడికవర్ హాస్పిటల్, మ్యాక్స్ బీన్ ఫార్మా మధ్య ఉన్న సంబంధాలు వెల్లడించాలంటూ డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో రూ. 13,200 కోట్ల బాగోతానికి సంబంధించిన ఫ్లెక్సీలు హాస్పిటల్ పరిసర ప్రాంతాల్లో వెలిశాయి. సమాచారం అందుకున్న గోపాలపురం పోలీసులు అక్కడికి చేరుకుని ఫ్లెక్సీలను తొలగించారు. జీహెచ్ఎంసీ అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కంటోన్మెంట్, పికెట్ ప్రాంతాని కి చెందిన సాయికిరణ్, వినీత్‌ను అదుపులోకి తీసుకున్నారు. మరో ఆరుగురి కోసం గాలిస్తున్నట్లు తెలిసింది. ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారంటూ బీఆర్ఎస్ కార్యకర్తలను అరెస్టు చేయడంపై గులాబీ వర్గాలు మండిపడుతున్నాయి.

భవిష్యత్తులో తెలంగాణకు బీసీ సీఎం.. టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్

మొదటిపేజీ తరువాయి.. తెలంగాణకు భవిష్యత్తు లో బీసీ వర్గానికి చెందిన నేత ముఖ్యమంత్రి అవుతారని, అందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ, ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి పూర్తి మద్దతు ఇస్తారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ కాంగ్రెస్ ఓబీసీ విభాగం ఆధ్వర్యంలో ఆదివారం శంషాబాద్‌లో జరిగిన సమావేశంలో ఆయన చేసిన ఈ వ్యా ఖ్యలు రాజకీయ వర్గాల్లో ప్రాధాన్యం సంతరించుకున్నాయి. బీసీల హక్కుల కోసం, కులగణన కోసం రాహుల్‌గాంధీ గట్టిగా పోరాడుతున్నారని, ఆయన స్ఫూర్తితోనే తాము ఈ డిమాండ్‌ను ముందుకు తీసుకొచ్చామని తెలిపారు. బీసీలకు రావాల్సిన వాటాను అన్ని కులాలను ఒప్పించి తీసుకుంటామని, అవసరమైతే లాక్కుంటామని తేల్చిచెప్పారు. త్వరలో జరిగే క్యాబినెట్ విస్తరణలోనూ, ఎమ్మెల్సీ, కార్పొరేషన్ చైర్మన్ల నియామకంలోనూ బీసీలకు తగిన ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ బీసీలు ఎవరికీ వ్యతిరేకం కాదని, సమావేశంలో ఓబీసీ సెల్ కన్వీనర్, ఎమ్మెల్యే వీరపల్లి శంకరయ్య, ప్రభుత్వ సలహాదారు వీ హనుమంతరావు, పలువురు ఓబీసీ ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై విజిలెన్స్ విచారణ..
కేరళలో పాత కేసు రీఓపెన్

మొదటిపేజీ తరువాయి.. ప్రస్తుత భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌పై తాజాగా విజిలెన్స్ విచారణకు కేరళ ప్రభుత్వం ఆదేశించింది. ఆయన గతంలో కేరళ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ (పీడబ్ల్యూడీ) సెక్రటరీగా పని చేసిన సమయంలో వచ్చిన ఆరోపణలకు సంబంధించి ఈ విచారణ జరగనుంది. కాంగ్రెస్ నేత మలయిన్‌కీళు వేణుగోపాల్ సమర్పించిన పిటిషన్ ఆధారంగా, రాష్ట్ర హోంమంత్రి రమేశ్ చెన్నితాల ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కేసు 2006 నాటిది. కేరళ రాష్ట్ర రవాణా ప్రాజెక్ట్ (కేఎస్‌టీపీ) కింద ఎంసీ రోడ్డు అభివృద్ధి పనుల్లో భాగస్వామిగా ఉన్న పాటి-బెల్ కన్సార్టియం తరఫున పనిచేసిన మలేషియన్ సివిల్ ఇంజనీర్ లీ సీ బీన్, కేరళ నుంచి తిరిగి వెళ్లాక 2006 నవంబర్‌లో కౌలాలంపూర్‌లో ఆత్మహత్య చేసుకున్నారు. ఆయన రాశారని చెబుతున్న సూసైడ్ నోట్‌లో అప్పటి పీడబ్ల్యూడీ సెక్రటరీగా ఉన్న జ్ఞానేశ్ కుమార్ పేరు ఉన్నట్లు ఆరోపణలు వచ్చాయి. ప్రాజెక్టు పనుల్లో అవకతవకలు జరిగాయని, ఈ కేసులో 2006లో జరిగిన ప్రాథమిక విజిలెన్స్ విచారణ బాహ్య ఒత్తిళ్ల కారణంగా పక్కదారి పట్టిందని వేణుగోపాల్ తన పిటిషన్‌లో ఆరోపించారు. ఈ ఆరోపణలను తీవ్రంగా పరిగణించిన హోంమంత్రి రమేశ్ చెన్నితాల, నాటి విచారణకు సంబంధించిన ఫైళ్లన్నింటినీ వెంటనే తమకు సమర్పించాలని విజిలెన్స్ అండ్ యాంటీ కరప్షన్ బ్యూరో'ను (వీఏసీబీ) ఆదేశించారు. ఆనాటి దర్యాప్తు ఎలా జరిగిందీ, నిజంగానే ఏవైనా బయటి శక్తులు దానిని ప్రభావితం చేశాయా అనే కోణంలో ఈ ఫైళ్లను పరిశీలించనున్నారు. నాటి విచారణపై వచ్చిన జోక్యం ఆరోపణలపై సమగ్ర దర్యాప్తు జరిపి, నివేదిక ఆధారంగా తగిన చర్యలు తీసుకోవాలని విజిలెన్స్ డైరెక్టర్‌ను హోంమంత్రి ఆదేశించారు. అయితే, సూసైడ్ నోట్‌లో పేరు ప్రస్తావించినంత మాత్రాన లేదా తాజా విచారణకు ఆదేశించినంత మాత్రాన జ్ఞానేశ్ కుమార్ తప్పు చేసినట్లు నిర్ధారణ కాదని స్పష్టమవుతోంది. విజిలెన్స్ దర్యాప్తులో వెల్లడయ్యే వాస్తవాల ఆధారంగా ప్రభుత్వం తదుపరి చర్యలు తీసుకోనుంది. ప్రస్తుతానికి పాత రికార్డులను పరిశీలించి, జోక్యం ఆరోపణలపై దృష్టి సారించడం ఈ విచారణ ప్రధాన ఉద్దేశం.

గ్యారెంటీలకు గోరీ కట్టిన రేవంత్ రెడ్డి - హరీష్ రావు

మొదటిపేజీ తరువాయి.. కన్నెపల్లిలో కట్క ఒత్తితే నీళ్లు మల్లన్న సాగర్‌లోకి నీళ్లు దుంకుతాయని తెలిపారు. గోదావరిలో పారుతున్న నీళ్లను ఎత్తలేని దుస్థితిలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఉన్నదని విమర్శించారు. మల్లన్నసాగర్ రైతుల పక్షాన రెండు రోజులు దొంగ దీక్షలు చేసి.. అధికారంలోకి వస్తే పరిహారం డబుల్ ఇస్తామని చెప్పి ఇప్పుడు ఆ గ్రామాల వైపు చూసిన దాఖలాలు లేవని మండిపడ్డారు. పెండింగ్‌లో ఉన్న ఐదు-పదిశాతం బకాయిలను చెల్లించకుండా ఎట్లా హైదరాబాద్‌కు నీళ్లను తీసుకుపోతావో చూస్తామని హెచ్చరించారు. 'కన్నెపల్లిలో కట్క ఒత్తితే రైతులకు నీళ్లు కనిపిస్తాయి.. కేసీఆర్ గుర్తుకొస్తాడు, పండించిన పంటలకు కొనాల్సి వస్తది. యూరియా ఇవ్వాల్సి వస్తది' అని భయపడి రేవంత్‌రెడ్డి రైతులకు నీళ్లియ్యకుండా ద్రోహం చేస్తున్నాడని విమర్శించారు. రాష్ట్రం లో కల్యాణలక్ష్మీ చెక్కుల కోసం రెండు లక్షల మంది ఎదురుచూస్తున్నారని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు మైనారిటీల బడ్జెట్ రూ.300 కోట్లు ఉంటే కేసీఆర్ దానికి రూ.1,800 కోట్లకు తీసుకొస్తే రేవంత్‌రెడ్డి మాత్రం తగ్గించి రూ.1,300 కోట్లకు తెచ్చారని దుయ్యబట్టారు. అధికారంలోకి వస్తే రూ.4 వేల కోట్ల బడ్జెట్ ఇస్తామంటూ అబద్ధాలు పలికారని ధ్వజమెత్తారు. తుర్కకాశీ, మైనారిటీ ముస్లింలకు కార్పొరేషన్‌లో ఉన్న రూపాయి కూడా లబ్ధి చేకూరడం లేదని విమర్శించారు. మూడేండ్లలో అన్ని వర్గాలకు మోసం చేసిన ఘనత కాంగ్రెస్‌కు దక్కుతుందని అన్నారు. మూడేండ్లలో మైనారిటీలకు కాంగ్రెస్ ఇచ్చింది రూ.14 కోట్లు మాత్రమేనని స్పష్టంచేశారు. మైనారిటీ కార్పొరేషన్‌లో ఏడు నెలలుగా జీతాలు లేవని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ వీ యాదవరెడ్డి, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి పంటేరు ప్రతాప్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఫారూక్ హుస్సేన్, ఎంఎన్ శ్రీనివాస్, బడే సాహెబ్ లు పాల్గొన్నారు.

నిత్యం నిఘా
తెలుగు దినపత్రిక

ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కటుబడి ఉంది

- **కార్మికుల హక్కులు, ఉద్యోగ భద్రతకు ప్రాధాన్యంఐక్య కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పిలుపు**



హన్మకొండ,అక్టోబర్ 04(నిత్యం నిఘా ప్రతినిధి): హనుమకొండ లోకల్ ఆర్టీసీ డిపోలో ఆదివారం ఆర్టీసీ కార్మిక సంఘాల ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. కార్యక్రమానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ముఖ్య అతిథిగా హాజరై డిపో గ్యారేజ్, బస్‌స్టేషన్ ఆవరణ లోని కార్మికులను కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సంస్థ అభివృద్ధితో పాటు కార్మికుల హక్కుల పరిరక్షణ, ఉద్యోగ భద్రతకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. కార్మికులు మానసిక ఒత్తిడికి గురికాకుండా మెరుగైన పని పరిస్థితులు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. కార్మికుల పెండింగ్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. టీడబ్ల్యూయూ, ఎన్‌డబ్ల్యూఎఫ్, ఐఎన్‌టీయూసీ ఐక్య కూటమి మద్దతు ఇచ్చే అభ్యర్థులను గెలిపించాలని కార్మికులను కోరారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు మహమ్మద్ ఆయూబ్, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ కార్మిక సంఘాల నాయకులు, ఐక్య కూటమి నాయకులు, పెద్ద సంఖ్యలో ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

రంగసాయిపేటలో రావణవధకు ఏర్పాట్లకు శ్రీకారం

- **విజయదశమి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు దసరా ఉత్సవ సమితి సన్నాహాలు**
- **ప్రజాప్రతినిధులు, అధికారులకు వినతిపత్రాలు అందజేయనున్న ఉత్సవ సమితి**



వరంగల్ ,అక్టోబర్ 04 (నిత్యం నిఘాప్రతినిధి) : వరంగల్ రంగసాయిపేటలోని మహంకాళి గుడి ఆవరణలో విజయదశమి సందర్భంగా రావణవధ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లకు శ్రీకారం చుట్టినట్లు రంగసాయిపేట దసరా ఉత్సవ సమితి అధ్యక్షుడు గుండు పూర్ణచందర్ తెలిపారు.ఆదివారం కాంక్ష కన్వెన్షన్‌లో గుండు పూర్ణచందర్ అధ్యక్షతన దసరా ఉత్సవ సమితి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 20న విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని మహంకాళి గుడి ఆవరణలో రావణవధ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమానికి అవసరమైన అనుమతులు, ఏర్పాట్ల కోసం ప్రజాప్రతినిధులు, అధికారులను కలిసి వినతిపత్రాలు సమర్పించనున్నట్లు పేర్కొన్నారు.సమితి ప్రధాన కార్యదర్శి దామెర కొండ కరుణాకర్ మాట్లాడుతూ రావణవధ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు పుర ప్రముఖులు తమ సలహాలు, సూచనలు అందించాలని కోరారు. కార్యక్రమంలో అందరూ భాగస్వాములై సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ఉత్సవ సమితి ముఖ్య సలహాదారులు ముత్తినేని రామమూర్తి, మండల లక్ష్మయ్య, ఉపాధ్యక్షులు పరికిపండ్ల రాజేశ్వర్‌రావు, డాక్టర్ కోట శ్రీధర్‌కుమార్, వలుపదాసు రాజశేఖర్, కోశాధికారి కొక్కొండ భాస్కర్, కార్యనిర్వాహక కార్యదర్శులు పాకాల మనోహర్, బక్కి వంశీ, పస్తం భిక్షపతి, కార్యదర్శులు కేంచ రమేష్, బజ్జూరి వీరేశం, కన్నెబోయిన కుమార్, కార్యవర్గ సభ్యులు పాకాల రాజేందర్, గుండు నవీన్‌కుమార్, కత్తెరపల్లి వేణు, దేవునూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

త్వరలో చర్ల తహసీల్దార్ కార్యాలయ ముట్టడి

- **ఆదివాసీ చట్టాల అమలులో అధికారులు విఫలం**
- **గ్రామకంఠం, ప్రభుత్వ భూముల ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని తుడుందెబ్బ డిమాండ్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/చర్ల, అక్టోబర్ 04 (నిత్యం నిఘా ప్రతినిధి): చర్ల మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తుడుందెబ్బ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వరప్రసాద్ ఆరోపించారు. సమస్యల పరిష్కారం కోసం త్వరలో చర్ల తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ప్రకటించారు.శనివారం సాయంత్రం చర్ల మండల తుడుందెబ్బ అధ్యక్షుడు పూనెం రవికిరణ్ అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశానికి వరప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మండలంలోని ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారులు కనీసం స్పందించకపోవడం బాధాకరమన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో భారత రాజ్యాంగంలోని ఐదో షెడ్యూల్, ఎల్‌టీఆర్ 1/70 చట్టం, 1996 పీసా చట్టాలు అమల్లో ఉన్నప్పటికీ వాటి అమలులో నిర్లక్ష్యం జరుగుతోందని ఆరోపించారు. వలస గిరిజనేతరులు సరైన అనుమతులు, రికార్డులు లేకుండానే గ్రామకంఠం భూములు, ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తున్నారని, వాటిపై అధికారులు చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. భూ ఆక్రమణలపై తుడుందెబ్బ ఆధ్వర్యంలో పలుమార్లు అధికారులకు లిఖితపూర్వకంగా వినతిపత్రాలు సమర్పించినా ఫలితం లేకపోయిందన్నారు. క్షేత్రస్థాయి రెవెన్యూ అధికారుల పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆదివాసీల హక్కుల పరిరక్షణ, మండల సమస్యల పరిష్కారం కోసం తహసీల్దార్ కార్యాలయ ముట్టడి తేదీని త్వరలో ఖరారు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రతి గూడెం, గ్రామం నుంచి ఆదివాసీలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో తుడుందెబ్బ రాష్ట్ర పొలిట్‌బ్యూరో సభ్యుడు వాసం ముసలయ్య, ప్రధాన కార్యదర్శి కోరం భిక్షపతి, చర్ల మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కలం శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు పురిటి ప్రశాంత్, కార్యదర్శి అలెం కిషోర్, సహాయ కార్యదర్శులు తాటి శ్రీను, మోడెం సాగర్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు మడప అనిలక్‌కుమార, సోయాం సీతారాములు, కోశాధికారి సోడి రవీంద్ర, సామాజిక మాధ్యమాల ఇన్‌చార్జీలు కోరం వేణు, ఇర్ప అరుణ్‌తేజ్, నాయకులు పర్శిక వినయ్, పూనెం రాంబాబు, తుర్రం గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా చేయాలి

- **కరెంట్ కోతలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారుబొగ్గు కొరత, విద్యుత్ లైన్ సమస్యలు పరిష్కరించాలి: బీఆర్ఎస్ డిమాండ**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / చర్ల, అక్టోబర్ 04 (నిత్యం నిఘా ప్రతినిధి): వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా చేయాలని చర్ల మండల బీఆర్ఎస్ కన్వీనర్ దొడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యుత్ కోతలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే నిరంతర విద్యుత్ సరఫరా అందించి రైతులను ఆదుకోవాలని కోరారు. కేసీఆర్ హయాంలో వ్యవసాయానికి నిరంతర ఉచిత విద్యుత్ అందించగా, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు భరోసా హామీలతో పాటు విద్యుత్ సరఫరా విషయంలోనూ రైతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన విమర్శించారు. ప్రస్తుతం పగటిపూట 10 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నామని చెబుతున్నప్పటికీ తరచూ విద్యుత్ కోతలు విధిస్తుండటంతో పంటలకు సక్రమంగా నీరందించలేకపోతున్నామని మొగళ్లపల్లి రైతు నేదూరు సత్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. రోజంతా విద్యుత్ అంతరాయాలతో రెండు ఎకరాల భూమికి కూడా పూర్తిస్థాయిలో నీరు అందించలేకపోతున్నామని తెలిపారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలకు కారణమవుతున్న బొగ్గు కొరత, విద్యుత్ లైన్ల సమస్యలను వెంటనే పరిష్కరించి వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ అందించాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం కాకపోతే రైతుల పక్షాన ఆందోళనలు చేపడతామని బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు.

ఎంటీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన సీపీ

- **పరిశుభ్రత, క్రమశిక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి: సీపీ అంబర్ కిషోర్ ఝా**



రామగుండం, అక్టోబర్ 04 (నిత్యం నిఘా ప్రతినిధి): రామగుండం పోలీస్ కమిషనరేట్ ప్రధాన కార్యాలయంలోని మోటార్ రవాణా విభాగం కార్యాలయాన్ని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయ పరిసరాలు, పోలీసు వాహనాల పార్కింగ్ ప్రాంతం, సిబ్బంది విశ్రాంతి గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యాలయ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా, క్రమబద్ధంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. విధుల్లో ఉన్న సిబ్బంది క్రమశిక్షణతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. పోలీసు వాహనాల నిర్వహణ, సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.కార్యాలయ నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని సీపీ స్పష్టం చేశారు. పరిశుభ్రమైన, క్రమబద్ధమైన వాతావరణం పోలీసు సేవల నాణ్యతను, సిబ్బంది పనితీరును మరింత మెరుగుపరుస్తుందని పేర్కొన్నారు.

అక్రమ ఇసుక రవాణాపై పోలీసుల దాడులు

- **11 ఇసుక ట్రాక్టర్లు సీజ్అక్రమ ఇసుక తరలింపుపై కఠిన చర్యలు తప్పవు: ఎస్సై శ్రీనివాస్ యాదవ్**



పోతంగల్, అక్టోబర్ 04 (నిత్యం నిఘా ప్రతినిధి): పోతంగల్ మండలం సుంకిని గ్రామ శివారులోని మంజీరా నది నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారన్న సమాచారంతో కోటగిరి పోలీసులు ఆదివారం తెల్లవారుజామున దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో మొత్తం 11 ఇసుక ట్రాక్టర్లను పోలీసులు పట్టుకుని సీజ్ చేశారు. సుంకిని ఎక్స్ రోడ్డు వద్ద ఇసుక లోడ్‌తో వెళ్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకున్న పోలీసులు, మంజీరా నదిలో ఇసుక లోడ్ చేస్తుండగా మరో ఎనిమిది ట్రాక్టర్లను అదుపులోకి తీసుకున్నారు. మొత్తం 11 ట్రాక్టర్లను సీజ్ చేసి తదుపరి చర్యలు చేపట్టారు.అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని కోటగిరి ఎస్సై శ్రీనివాస్ యాదవ్ హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తరలింపును ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. అక్రమ ఇసుక రవాణాపై చర్యలు తీసుకున్న ఎస్సై శ్రీనివాస్ యాదవ్ నేతృత్వంలోని పోలీసు బృందాన్ని పలువురు అభినందించారు.

వంచనగిరిలో మృతుల కుటుంబాలకు కొండా సురేఖ పరామర్శ

- **కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అండగా ఉంటామని భరోసాకొమురెల్లి, కొమురమ్మ కుటుంబాలకు ఆర్థిక సాయం**





గీసుకొండ/వంచనగిరి ,అక్టోబర్ 04(నిత్యం నిఘా ప్రతినిధి): వంచనగిరి గ్రామంలో మృతి చెందిన బొల్లం కొమురెల్లి కుటుంబాన్ని మాజీ మంత్రి కొండా సురేఖ పరామర్శించారు. కొమురెల్లి పార్థివదేహానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం అనారోగ్యంతో మృతి చెందిన కొండా కొమురమ్మ కుటుంబాన్ని కూడా ఆమె పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, కష్టకాలంలో కొండా కుటుంబం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. అనంతరం కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. బాధిత కుటుంబాలకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటామని కొండా సురేఖ తెలిపారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఈ పరామర్శ కార్యక్రమంలో వరంగల్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాశ్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు గోపాల నవీన్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యం నిఘా
తెలుగు దినపత్రిక

మడికొండలో బాలబాలికలకు ఉచిత ఆధ్యాత్మిక తరగతులు

- భగవద్గీత శ్లోకాలు, నైతిక విలువలపై చిన్నారులకు బోధనక్రమ శిక్షణ, సేవాభావం, సంస్కారం పెంపొందించడమే లక్ష్యం



హనుమకొండ ,అక్టోబర్ 04(నిత్యం నిఘా ప్రతినిధి): మడికొండలోని శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి సేవా సమితి ఆధ్వర్యంలో బాలబాలికలకు ఉచిత ఆధ్యాత్మిక శిక్షణ తరగతులు నిర్వహించారు. ఆధునిక విద్యతో పాటు చిన్నారుల్లో ఆధ్యాత్మికత, నైతిక విలువలు పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.తరగతుల్లో విద్యార్థులకు భగవద్గీతలోని ముఖ్యమైన శ్లోకాలను బోధించడంతో పాటు వాటి అంతరార్థాలను సులభంగా వివరించారు. మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెంపొందించేందుకు ధ్యానం, సమాజంలో బాధ్యతాయుతంగా మెలగే విధానం, సద్భావన, ఇతరులకు సహాయం చేసే సేవాభావం వంటి మానవీయ విలువలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సేవా సమితి నిర్వాహకులు మాట్లాడుతూ చిన్న వయస్సులోనే పిల్లల్లో ఆధ్యాత్మిక చింతన, మంచి ప్రవర్తన, క్రమశిక్షణ, సామాజిక స్పృహను పెంపొందిస్తే వారు బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదుగుతారని తెలిపారు. చిన్నారుల్లో సేవాభావాన్ని పెంపొందించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు.కార్యక్రమానికి విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి మంచి స్పందన లభించింది. సేవా సమితి సభ్యులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రముఖులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు కల్లెడ విద్యార్థిని ఎంపిక

- జిల్లా స్థాయి పోటీల్లో 60 మీటర్ల పరుగు విభాగంలో మూడో స్థానం
- చందనను అభినందించిన కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు



పర్వతగిరి, అక్టోబర్ 04 (నిత్యం నిఘా ప్రతినిధి): హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించిన 20వ జాతీయ అంతర్‌జిల్లా జూనియర్ అథ్లెటిక్స్ పోటీలు–2026లో భాగంగా జరిగిన వరంగల్ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో కల్లెడలోని ఆర్‌డీఎఫ్–వనిత అచ్యుత పాయి జూనియర్ కళాశాల విద్యార్థిని జి. చందన ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఆడేపు జనార్దన్ తెలిపారు.కళాశాలలో ప్రథమ సంవత్సరం జీవశాస్త్రం, భౌతిక శాస్త్రం, రసాయనశాస్త్రం విభాగంలో చదువుతున్న జి. చందన 60 మీటర్ల పరుగు విభాగంలో మూడో స్థానం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించింది. ఈ సందర్భంగా చందనను కళాశాల ప్రిన్సిపాల్ ఆడేపు జనార్దన్, ఉప ప్రిన్సిపాల్ రాజు, పరిపాలనాధికారి సతీష్, అధ్యాపకులు సంతోష్, జయశంకర్, సైదులు, మహేష్, ధాన్య, కిషన్, వేణు, శ్రీలత, గుంశావళి, ధనలక్ష్మి , ప్రవీణ్, తిరుమల, మహేష్, వ్యాయామ విద్యా సంచాలకుడు బర్ల రాజు అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ చందన అత్యుత్తమ ప్రతిభ కనబరిచి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి

- ప్రజా సమస్యల పరిష్కారానికి దరఖాస్తులు స్వీకరించాలి
- ములుగు జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు



ములుగు, అక్టోబర్ 04 (నిత్యం నిఘా ప్రతినిధి); ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ములుగు జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు సూచించారు.సోమవారం ములుగు జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. అదే విధంగా ములుగు రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాల్లోనూ ప్రజావాణి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో జిల్లా అధికారులు, రెవెన్యూ డివిజన్ పరిధిలో సంబంధిత అధికారులు, మండల స్థాయిలో మండల అధికారులు ప్రజావాణి కార్యక్రమాలను నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను అధికారులు పరిశీలించి, సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని సూచించారు.ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను ప్రజావాణిలో సమర్పించి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

ఎస్ఐఆర్‌లో అర్హుల ఓట్లు తొలగిస్తే సహించం

- మతం, ప్రాంతం, వర్గం పేరుతో ఓటు హక్కును కాలరాయకూడదు
- అవకతవకలు జరిగితే ప్రజాక్షేత్రంలో పోరాటం తప్పదు: దాస్యం వినయ్ భాస్కర్



హన్మకొండ , అక్టోబర్ 04 (నిత్యం నిఘా ప్రతినిధి) : ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో అర్హులైన పౌరుల ఓట్లను తొలగిస్తే సహించేది లేదని మాజీ ప్రభుత్వ చీఫ్ విప్, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ హెచ్చరించారు. హన్మకొండలో నిర్వహించిన 'ఇండియన్ నేషనలిస్ట్ మూవ్‌మెంట్' సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ఎలాంటి అక్రమ పద్ధతుల్లోనూ తొలగించేందుకు ప్రయత్నించ కూడదన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో అర్హులైన ఏ ఒక్క పౌరుడి ఓటు కూడా తొలగిపోకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మైనారిటీలు, క్రైస్తవులు, ఆదివాసీలు, వలస కార్మికులు, యువత ఓటు హక్కును కోల్పోకుండా స్పష్టమైన, పారదర్శక మార్గదర్శకాలు ఉండాలని కోరారు. సాంకేతిక కారణాలు లేదా ఇతర కారణాలతో అర్హులైన ఓటర్లకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఓటర్ల జాబితాలో పొరపాట్లు చోటుచేసుకుంటే వాటిపై అభ్యంతరాలు, దావాలు సమర్పించేందుకు పౌరులకు తగిన సమయం, అవకాశం కల్పించాలని కోరారు. అర్హతను నిరూపించుకునే అవకాశం ప్రతి పౌరుడికి ఉండేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. అర్హులైన పౌరులకు అన్యాయం జరిగితే ప్రజాక్షేత్రంలో పోరాటం చేపడతామని దాస్యం వినయ్ భాస్కర్ హెచ్చరించారు. సమావేశంలో పలువురు నగర ప్రముఖులు, ప్రజాసంఘాల నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

మంథని అభివృద్ధి కనిపించకపోతే కళ్లున్నా కబోదివేనా?

- పుట్ట మధు విమర్శలకు కాంగ్రెస్ నేతల ఘాటు కౌంటర్
- వ్యక్తిగత విమర్శలు మాని వాస్తవాలు తెలుసుకోవాలి: మంథని మున్సిపల్ చైర్మన్



మంథని, అక్టోబర్ 04 (నిత్యం నిఘా ప్రతినిధి):మంథని అభివృద్ధిపై అవగాహన లేకుండా మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ రాజకీయ విమర్శలు చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చొరవతో జరుగుతున్న అభివృద్ధి పనులు కళ్లముందు కనిపిస్తున్నా వాటిని పట్టించుకోకుండా విమర్శలు చేయడం సరికాదన్నారు.మంథని పాత కూరగాయల మార్కెట్‌లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ మాట్లాడుతూ శ్రీధర్‌బాబు చొరవతో మంథనిలో రోడ్లు, డ్రైనేజీలు, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, సమీకృత మార్కెట్, నూతన ఆసుపత్రి, మున్సిపల్ కార్యాలయం, ప్రభుత్వ కార్యాలయాలు, సమీకృత పాఠశాల వంటి అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. మంథనిలో జరుగుతున్న అభివృద్ధి కనిపించకపోతే అది ప్రజల తప్పు కాదని, పుట్ట మధు చూపు సమస్య అంటూ విమర్శించారు. దుద్దిళ్ల కుటుంబంపై వ్యక్తిగత విమర్శలు చేయడం మానుకుని ప్రజా సమస్యలు, అభివృద్ధిపై నిర్మాణాత్మకంగా మాట్లాడాలని సూచించారు. శ్రీధర్‌బాబు నాయకత్వంలో మంథనిని మరింత అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ లక్ష్యమని స్పష్టం చేశారు. సమావేశంలో రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి సభ్యుడు, మార్కెట్ కమిటీ చైర్మన్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు, మంథని మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సూరారంలో గ్యాస్ దుర్వాసనతో ఉక్కిరిబిక్కిరి

- రాత్రివేళల్లో తీవ్రత.. వృద్ధులు, చిన్నారులకు ఇబ్బందులు
- గ్యాస్ ప్రాంతాన్ని తనిఖీ చేసి కారణం గుర్తించాలి: గ్రామస్తుల డిమాండ్



ఎల్కతుర్తి, అక్టోబర్ 04 (నిత్యం నిఘా ప్రతినిధి): హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం సూరారాం గ్రామ ప్రజలను గ్యాస్ దుర్వాసన తీవ్రంగా వేధిస్తోంది. గ్రామానికి సుమారు కిలోమీటరు దూరంలో ఉన్న రిలయన్స్ గ్యాస్ ప్రాంతం నుంచి కొంతకాలంగా దుర్వాసన వస్తోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో దుర్వాసన తీవ్రత పెరుగుతోందని, ఇళ్లలో ఉండటమే కష్టంగా మారుతోందని పేర్కొన్నారు.

దుర్వాసన కారణంగా వృద్ధులు, చిన్నారులు, అనారోగ్యంతో ఉన్నవారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్తులు తెలిపారు. దుర్వాసన ఎక్కువగా ఉన్న సమయంలో దగ్గు, తుమ్ములు, గొంతులో ఇబ్బంది, ఆయాసం వంటి సమస్యలు ఎదురవుతున్నాయని పలువురు పేర్కొన్నారు. రాత్రివేళల్లో పిల్లలు, వృద్ధులు ప్రశాంతంగా నిద్రపోలేక పోతున్నారని తెలిపారు. కొందరు దుర్వాసన నుంచి ఉపశమనం పొందేందుకు ఇళ్ల తలుపులు, కిటికీలు మూసుకోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఇళ్లలో ఉండలేని పరిస్థితి

గాలి వేగం తక్కువగా ఉండే రాత్రి వేళల్లో దుర్వాసన గ్రామం వైపు ఎక్కువగా వస్తోందని గ్రామస్తులు చెబుతున్నారు. దీంతో సాధారణ జీవనం సైతం ఇబ్బందికరంగా మారుతోందన్నారు. గ్యాస్ కార్యకలాపాల నుంచి దుర్వాసన వస్తుందా, పైపులైన్లు, వాల్వులు, పరికరాల్లో సాంకేతిక లోపాల కారణంగానే సమస్య తలెత్తుతోందా అనే అంశాలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని కోరుతున్నారు.

గాలిలో హానికర వాయువులపై పరీక్షలు చేయాలి

గ్యాస్ ప్రాంతాన్ని సంబంధిత అధికారులు వెంటనే తనిఖీ చేసి, గాలిలో హానికర వాయువులు ఉన్నాయా అనే విషయాన్ని శాస్త్రీయంగా నిర్ధారించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. అవసరమైతే కాలుష్య నియంత్రణ, రెవెన్యూ, వైద్య ఆరోగ్య, పరిశ్రమల శాఖల అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించాలని కోరుతున్నారు. దుర్వాసనకు కారణమైన లోపాలు గుర్తిస్తే వెంటనే సరిచేయాలని, ప్రజల భద్రతకు ముప్పు ఉన్నట్లు తేలితే అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ప్రభావిత ప్రాంత ప్రజల ఆరోగ్య పరిస్థితిపై వైద్య సిబ్బందితో పరిశీలన నిర్వహించి, అవసరమైన వైద్య సహాయం అందించాలని కోరారు.



సమస్యను నిర్లక్ష్యం చేయొద్దు

గ్యాస్ ప్రాంతానికి సమీపంలో నివసిస్తున్న ప్రజల ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూరారాం గ్రామస్తులు కోరుతున్నారు. దుర్వాసన ఏ ప్రాంతం నుంచి, ఏ సమయంలో ఎక్కువగా వస్తుందో గుర్తించి, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. సమస్యపై అధికారులు వెంటనే స్పందించి క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టాలని, నిర్లక్ష్యం చేయకుండా ప్రజల భద్రతకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న వి.పి. గౌతమ్

- కుటుంబ సమేతంగా ఆలయానికి విచ్చేసిన తెలంగాణ గృహ నిర్మాణ మండలి ఉపాధ్యక్షుడుప్రత్యేక పూజలు నిర్వహించిన అర్చకులు.. ప్రసాదం అందజేత



వరంగల్ భద్రకాళి ఆలయం , అక్టోబర్ 04 (నిత్యం నిఘా ప్రతినిధి): వరంగల్ మహానగరంలోని చరిత్ర ప్రసిద్ధ శ్రీ భద్రకాళి దేవస్థానాన్ని తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ మండలి ఉపాధ్యక్షుడు వి.పి. గౌతమ్ ఆదివారం సాయంత్రం కుటుంబ సమేతంగా సందర్శించారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు అర్చకులు, అధికారులు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా వి.పి. గౌతమ్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేష వస్త్రాలను బహూకరించారు. ఆలయ అధికారులు ఆయనకు ప్రసాదాలను అందజేశారు.

నిత్యం నిఘా
తెలుగు దినపత్రిక

ములుగు జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్‌గా డాక్టర్ అల్లం అప్పయ్య

- **నూతన పాలక మండలి ఎన్నిక పూర్తి.. వివరాలు వెల్లడించిన ఎలక్షన్ ఆఫీసర్ ఏ. ధర్మనాయక్**





ములుగు, అక్టోబర్ 04 (నిత్యం నిఘా ప్రతినిధి): ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ములుగు జిల్లా శాఖ నూతన పాలక మండలి ఎన్నిక ప్రక్రియ పూర్తయిందని ఎలక్షన్ ఆఫీసర్ ఏ. ధర్మనాయక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా చైర్మన్‌గా డాక్టర్ అల్లం అప్పయ్య, వైస్ చైర్మన్‌గా గంగిశెట్టి శ్రీనివాస్, ట్రెజరర్‌గా శిరుప సతీష్‌కుమార్ ఎన్నికైనట్లు వెల్లడించారు.జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షుడు, జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు ఆదేశాల మేరకు ఆదివారం ములుగులోని రెడ్‌క్రాస్ సొసైటీ ప్రాంగణంలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించినట్లు తెలిపారు. ఉదయం 10 గంటలకు ఎన్నిక నిర్వహించాల్సి ఉండగా, కోరం పూర్తిగా హాజరు కాకపోవడంతో 10.30 గంటల వరకు సమయం పొడిగించి ఎన్నికల ప్రక్రియను పూర్తి చేసినట్లు పేర్కొన్నారు.రాష్ట్ర పాలక మండలి సభ్యుడిగా కొత్తపల్లి ప్రసాదరావు ఎన్నికైనట్లు తెలిపారు. జిల్లా పాలక మండలి సభ్యులుగా చుంచు రమేశ్, అబ్బు సతీశ్, గూడూరు మహిపాల్, కొట్టి రాజిరెడ్డి, వడ్డి శ్రీనాథ్, గార నర్సింహా రావు, కోగిల సారయ్య, ముక్కు సుబ్బారెడ్డి, పింగిలి నాగరాజ్, వావిలాల రవితేజ, రామిడి కృష్ణారెడ్డి ఎన్నికైనట్లు వెల్లడించారు. ఎన్నికైన మొత్తం 15 మంది సభ్యుల వివరాలతో ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎలక్షన్ ఆఫీసర్ ఏ. ధర్మనాయక్ తెలిపారు.

ఖమ్మంపల్లిలో జోరుగా ఇసుక అక్రమ రవాణా

- **ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఇసుకను ఇతర అవసరాలకు తరలిస్తున్నారంటూ ఆరోపణలు**
- **పట్టపగలే రవాణా.. అధికారులకు సమాచారం ఇచ్చినా చర్యలు లేవంటున్న గ్రామస్తులు**



పెద్దపల్లి జిల్లా /ముత్తారం, అక్టోబర్04 (నిత్యం నిఘా ప్రతినిధి): పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఖమ్మంపల్లి పరిధిలోని మానేరు నది నుంచి ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతోందని గ్రామస్తులు, రైతులు ఆరోపిస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల కోసం ప్రభుత్వం అనుమతించిన ఇసుకను కొందరు నిబంధనలకు విరుద్ధంగా ఇతర అవసరాలకు తరలిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఇసుక తరలింపునకు ఉన్న అనుమతులను ఆసరాగా చేసుకుని కొందరు అక్రమంగా ఇసుకను సేకరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఖమ్మంపల్లి నుంచి ఇసుకను మంథని శతాబ్ది కాలనీ ప్రాంతంలో డంప్ చేసి, అక్కడి నుంచి లారీల ద్వారా పెద్దపల్లి సమీపంలోని రాఘవాపూర్ ప్రాంతంలోని ఇటుక బట్టీలకు తరలిస్తున్నట్లు వారు పేర్కొంటున్నారు. ఖమ్మంపల్లి పరిధిలో రోజుకు సుమారు 50 ట్రాక్టర్ల ఇసుక రవాణా జరుగుతోందని రైతులు చెబుతున్నారు. దీనికి తోడు భారీ లారీల రాకపోకలు పెరగడంతో మంథని–ఖమ్మంపల్లి, సీతంపేట, ధర్మారం, బిట్టుపల్లి వైపు వెళ్లే రహదారిపై ప్రయాణికులు, స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ఇసుక అక్రమ రవాణాపై రెవెన్యూ, పోలీసు, గనుల శాఖ అధికారులకు సమాచారం అందించినప్పటికీ ఇప్పటివరకు తగిన చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ కొరవడటంతోనే అక్రమ రవాణా నిరంతరంగా కొనసాగుతోందని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో తరలిస్తున్న ఇసుక వాస్తవంగా ఎక్కడికి వెళ్తోంది? ఎవరికి అనుమతులు ఉన్నాయి? అనుమతించిన పరిమాణానికి మించి ఇసుక తరలిస్తున్నారా? అనే అంశాలపై అధికారులు సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తేవాలని ఖమ్మంపల్లి గ్రామస్తులు, రైతులు కోరుతున్నారు.

మీసేవ నిర్వాహకుల హక్కుల కోసం ఐక్య పోరాటం

- **తెలంగాణ మీసేవ సమాఖ్య నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక**
- **సమస్యల పరిష్కారం, హక్కులు, సంక్షేమం కోసం సమిష్టిగా పనిచేస్తాం**



వరంగల్, అక్టోబర్04 (నిత్యం నిఘా ప్రతినిధి): తెలంగాణలోని మీసేవ కేంద్రాల నిర్వాహకుల సమస్యల పరిష్కారం కోసం సమిష్టిగా పోరాడేందుకు మీసేవ నిర్వాహకులు సిద్ధమయ్యారు. వరంగల్‌లోని పద్మశాలి కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన తెలంగాణ మీసేవ కేంద్రాల నిర్వాహకుల సమావేశంలో తెలంగాణ మీసేవ సమాఖ్య నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా మీసేవ కేంద్రాల నిర్వాహకులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, వారి హక్కులు, సంక్షేమం, వృత్తిపరమైన భద్రత కోసం ఐక్యంగా పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు. మీసేవ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తూనే నిర్వాహకుల సమస్యల పరిష్కారం కోసం సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులతో చర్చలు జరిపేందుకు నూతన కార్యవర్గం చర్యలు చేపట్టనుంది.

నూతన కార్యవర్గం

అధ్యక్షుడిగా సామల రాకేశ్, ప్రధాన కార్యదర్శిగా కూచన సంతోష్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా సాజిద్, లావణ్య, సంయుక్త కార్యదర్శులుగా బూర రామ్ ప్రసాద్, రాజు కుమార్, యాకుబ్, కార్యనిర్వాహక కార్యదర్శులుగా కృష్ణమూర్తి, పూర్ణచందర్ ఎన్నికయ్యారు.

ప్రధాన కోశాధికారిగా నరేష్, కోశాధికారులుగా స్వామి, రాజు, సాంస్కృతిక కార్యదర్శిగా వినయ్ కుమార్, మహిళా సమన్వయకర్తలుగా శ్రీలత, లక్ష్మి శ్రావణి, ప్రచార మాధ్యమాల బాధ్యులుగా రవి, నరేష్ ఎన్నికయ్యారు. సలహాదారులుగా సదానందం, రమేష్, ఐలయ్య, న్యాయ సలహాదారుగా చల్ల శ్రవణ్, సాంకేతిక సలహాదారుగా జయకర్ బాధ్యతలు స్వీకరించారు. కార్యవర్గ సభ్యులుగా సురేష్, శివ, ప్రశాంత్, సోమేశ్వర్, వంశీ, రమేష్, మహేందర్, రాజు, లింగయ్య ఎన్నికయ్యారు.

ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి మీసేవ కేంద్ర నిర్వాహకుడి సమస్యను తమ సమస్యగా భావించి ఐక్యంగా పనిచేస్తామని తెలిపారు. నిర్వాహకుల హక్కులు, సంక్షేమం, వృత్తిపరమైన భద్రత కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

మీసేవ కేంద్రాల నిర్వాహకుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో సమావేశంలో హర్షం వ్యక్తమైంది. పలువురు మీసేవ నిర్వాహకులు నూతన కార్యవర్గ సభ్యులను అభినందించారు.

చిన్ననాటి జ్ఞాపకాలకు వేదికగా కాటాపూర్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

- **లక్నవరం సరస్సు వద్ద 1994–95 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక**



కాటాపూర్, అక్టోబర్ 04 (నిత్యం నిఘా ప్రతినిధి): తాడ్వాయి మండలం కాటాపూర్ పాఠశాలలో 1994–95 విద్యా సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు లక్నవరం సరస్సు వద్ద ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఎన్నో ఏళ్ల తర్వాత ఒకే వేదికపై కలుసుకున్న పూర్వ విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఆనందంగా గడిపారు.ఈ సందర్భంగా అప్పటి పాఠశాల రోజుల్లో జరిగిన సంఘటనలు, స్నేహబంధాలు, ఉపాధ్యాయులతో ఉన్న అనుబంధాలను గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం తాము ఏ రంగాల్లో ఉన్నాము, సాధించిన అభివృద్ధి, ఎదుర్కొన్న కష్టసుఖాలను ఒకరితో ఒకరు పంచుకున్నారు. భవిష్యత్‌లో తమ స్నేహబంధాన్ని కొనసాగిస్తూ పరస్పరం సహకరించుకోవాలని నిర్ణయించారు. అలాగే సమాజ అభివృద్ధిలో తమ వంతు భాగస్వామ్యం అందించేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలు, భవిష్యత్ ప్రణాళికలపై చర్చించారు. పూర్వ విద్యార్థులంతా కలిసి సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించుకోవడంతో సమ్మేళనం ఆత్మీయంగా సాగింది.

ఖమ్మం–నల్గొండ–వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో జీడీపీ పోటీ


- **అభ్యర్థిగా హైకోర్టు న్యాయవాది సోడే వెంకటేశ్వర్లును ఏకగ్రీవంగా ఎంపిక చేసిన పొలిటికల్ అఫైర్స్ కమిటీ**



భద్రాచలం, అక్టోబర్ 04 (నిత్యం నిఘా ప్రతినిధి): తెలంగాణలో త్వరలో జరగనున్న ఖమ్మం–నల్గొండ–వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నికల్లో గోండ్వానా దండకారణ్య పార్టీ (జీడీపీ) పోటీ చేయనున్నట్లు ఆ పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ చైర్మన్ గుండు శరత్ తెలిపారు. ఆదివారం జరిగిన కమిటీ సమావేశంలో ఎమ్మెల్సీ ఎన్నికలపై చర్చించిన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. ఎమ్మెల్సీ అభ్యర్థిగా తెలంగాణ హైకోర్టు న్యాయవాది, ఆదివాసీలు, బడుగు బలహీన వర్గాల తరఫున పనిచేస్తున్న విద్యార్థి, యువజన నాయకుడు సోడే వెంకటేశ్వర్లును పొలిటికల్ అఫైర్స్ కమిటీ ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు గుండు శరత్ తెలిపారు. పట్టభద్రుల సమస్యలతో పాటు విద్యార్థులు, యువత సమస్యలు, ఆదివాసీలు, బడుగు బలహీన వర్గాల హక్కుల అంశాలను ఎన్నికల్లో ప్రస్తావిస్తూ తమ అభ్యర్థిని ప్రజల ముందుకు తీసుకెళ్లనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో జీడీపీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యులు ఎస్. వెంకట్, కొమరం అనిల్ కుమార్, ఎం. సాయిబాబు, వజ్జ జ్యోతి బసు, ఎం.వి. రావు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్, ఆర్డీవో, ఎంపీడీవో కార్యాలయాల్లో అర్జీల స్వీకరణ

- **ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టనున్న అధికారులు**



హనుమకొండ, అక్టోబర్ 4 (నిత్యం నిఘా ప్రతినిధి): ప్రజా సమస్యల పరిష్కారానికి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు.హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంతో పాటు హనుమకొండ, పరకాల ఆర్డీవో కార్యాలయాలు, మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. అందిన అర్జీలను పరిశీలించి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.జిల్లా కలెక్టరేట్, ఆర్డీవో, మండల కార్యాలయాల్లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ సూచించారు.

రైతునేస్తం కార్యక్రమంలో సబ్సిడీ విత్తనాల పంపిణీ

- **యాసంగి సాగుకు రైతులు సబ్సిడీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి**



ఎల్కతుర్తి, అక్టోబర్ 03 (నిత్యం నిఘా ప్రతినిధి): ఎల్కతుర్తి రైతు వేదికలో శనివారం రైతునేస్తం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి హనుమకొండ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఆదిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు యాసంగి సీజన్‌లో రైతులకు సబ్సిడీపై విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రారంభించారు. ప్రత్యక్ష ప్రసారం అనంతరం ఏ.డీ.ఏ. ఆదిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఇంద్రసేనారెడ్డి రైతు వేదికలో రైతులకు పెసర, మినుము విత్తనాలను సబ్సిడీపై పంపిణీ చేశారు. యాసంగి సాగుకు అవసరమైన సబ్సిడీ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారులు సూచించారు. కార్యక్రమంలో బావుపేట సర్పంచ్ బత్తిని రవీందర్ గౌడ్, మండల వ్యవసాయ అధికారి ఎం. రాజ్‌కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి ఎం. పున్నంచందర్‌తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

నిత్యం నిఘా
తెలుగు దినపత్రిక

ఎస్ఐఆర్‌పై కాంగ్రెస్ నిరసనలకు పిలుపు

- మల్కాజిగిరిలో 6న తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన



నిత్యం నిఘా, మల్కాజిగిరి, అక్టోబర్ 04 : ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ నిరసనలకు సిద్ధమైంది. ఈ ప్రక్రియ రాజ్యాంగ స్ఫూర్తికి, ఓటు హక్కుకు విఘాతం కలిగించేలా ఉందని టీపీసీసీ నాయకుడు, మల్కాజిగిరి పరిశీలకుడు సమీర్ కౌశల్ ఆరోపించారు. అక్టోబర్ 6న మల్కాజిగిరి తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టనున్నట్లు తెలిపారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్‌రావు నాయకత్వంలో కలెక్టరేట్ వద్ద నిర్వహించే ఆందోళనలో కాంగ్రెస్ శ్రేణులు పాల్గొంటాయని చెప్పారు. అక్టోబర్ 8న ముఖ్యమంత్రి, టీపీసీసీ అధ్యక్షుడు ఏ. రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ట్యాంక్‌బండ్‌పై భారీ నిరసన చేపట్టనున్నట్లు వెల్లడించారు.అక్టోబర్ 7న బూత్ స్థాయి ఏజెంట్లకు అందే ఎస్ఐఆర్ దరఖాస్తులపై సంతకాలు చేయకుండా నిరసనలో భాగస్వాములు కావాలని కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు ప్రేమ్‌కుమార్, రాజ్ జితేంద్రనాథ్, మల్కాజిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి లక్ష్మీకాంత్‌రెడ్డి, బి–బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్‌యాదవ్, బి.కె. శ్రీనివాస్, గుండా నిరంజన్, పిట్టల శ్రీనివాస్, ఏకే మురుగేష్, జి.డి. సంపత్‌గౌడ్, రామచందర్, ప్రభ తదితరులు పాల్గొన్నారు.

బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి వద్ద పేదలకు అన్నదానం

- రెడీ టూ సర్వ్ ఫౌండేషన్, నవదీప ఫౌండేషన్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో కార్యక్రమం



నిత్యం నిఘా, హైదరాబాద్, అక్టోబర్ 4 : హైదరాబాద్ బంజారాహిల్స్‌లో ఉన్న బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి వద్ద రెడీ టూ సర్వ్ ఫౌండేషన్, నవదీప ఫౌండేషన్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆస్పత్రి వద్ద చికిత్స కోసం వచ్చిన పేద రోగులు, వారి కుటుంబ సభ్యులు, అవసరమైన వారికి సుమారు 300 మందికి ఉచితంగా భోజనం పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమంలో పలువురు స్వచ్ఛందంగా వాలంటీర్లుగా పాల్గొని, స్వయంగా ఆహారం పంపిణీ చేశారు.సమాజంలో ఆకలితో బాధపడుతున్న వారికి అండగా నిలవాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.పేద ప్రజల అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగించనున్నట్లు వెల్లడించారు. ఆస్పత్రుల వద్ద చికిత్స కోసం నిరీక్షించే పేద రోగులు, వారి కుటుంబ సభ్యులకు ఈ అన్నదానం ఎంతో ఉపయోగకరంగా మారిందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. 'రెడీ టూ సర్వ్' ఫౌండేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను పలువురు అభినందించారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ నిర్వాహకులు పెద్ది శంకర్ మాట్లాడుతూ, సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలనుకునే దాతలు, స్వచ్ఛంద సేవకులు తమను సంప్రదించాలని కోరారు. సమాజ సేవలో మరింత మంది భాగస్వాములు కావడం ద్వారా అవసరమైన వారికి మరింత విస్తృతంగా సహాయం అందించగలమని ఆయన పేర్కొన్నారు.

బదిలీపై వెళ్తున్న హెడ్ కానిస్టేబుల్ రామకృష్ణకు ఘన సన్మానం



నిత్యం నిఘా, పినపాక, అక్టోబర్ 04 : పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా, బయ్యారం పోలీస్ స్టేషన్ నుంచి బదిలీపై వెళ్తున్న హెడ్ కానిస్టేబుల్ సారం రామకృష్ణను పోలీస్ అధికారులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఆదివారం పినపాక మండలం ఈ బయ్యారం పోలీస్ స్టేషన్‌లో సన్మాన కార్యక్రమం నిర్వహించారు.బయ్యారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్ సురేష్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది రామకృష్ణను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్ శాఖకు అందించిన సేవలను అధికారులు, సిబ్బంది గుర్తుచేసుకున్నారు. బయ్యారం పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించిన సమయంలో ఆయన అందించిన సేవలను కొనియాడారు.పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన సారం రామకృష్ణకు అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

పూసూరు గ్రామ పంచాయతీకి సొంత భవనం ఎప్పుడు?

- పంచాయతీ ఏర్పడి ఏళ్లు గడుస్తున్నా శాశ్వత భవనం కరవు
- అర్హత ఉంటే మంజూరు ఎందుకు కాలేదు.. మంజూరైతే పనులు ఎందుకు ప్రారంభం కాలేదు?

వాజేడు, అక్టోబర్ 04 (నిత్యం నిఘా ప్రతినిధి): ములుగు జిల్లా వాజేడు మండలం పూసూరు గ్రామ పంచాయతీకి సొంత భవనం ఎప్పుడు నిర్మిస్తారనే ప్రశ్నలు గ్రామ ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. గ్రామ పంచాయతీగా ఏర్పడి సంవత్సరాలు గడుస్తున్నా ప్రజలకు అందుబాటులో ఉండే శాశ్వత పంచాయతీ కార్యాలయం లేకపోవడంపై స్థానికులు సంబంధిత అధికారులను ప్రశ్నిస్తున్నారు.
గ్రామ ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించే కీలక కేంద్రంగా పంచాయతీ కార్యాలయం ఉంటుంది. జనన, మరణ ధ్రువపత్రాలు, పారిశుద్ధ్యం, తాగునీరు, వీధి దీపాలు, గ్రామ అభివృద్ధి పనులు తదితర అంశాలు పంచాయతీ పాలనతో ముడిపడి ఉంటాయి. అలాంటి కార్యాలయానికి శాశ్వత భవనం లేకపోవడంపై అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని గ్రామస్థులు అంటున్నారు.

అర్హత ఉన్నా ఎందుకు మంజూరు కాలేదు?
పూసూరు గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత ఉందా? ఉంటే ఇప్పటివరకు భవనం ఎందుకు మంజూరు కాలేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇప్పటికే ప్రతిపాదనలు పంపి ఉంటే వాటి పరిస్థితి ఏమిటి? నిధులు మంజూరయ్యాయా? మంజూరై ఉంటే నిర్మాణ పనులు ఎందుకు ప్రారంభం కాలేదనే విషయాలను అధికారులు స్పష్టం చేయాలని ప్రజలు కోరుతున్నారు. పంచాయతీ భవనం నిర్మాణానికి అర్హత లేకపోతే అందుకు కారణమైన నిబంధనలు ఏమిటి, భవిష్యత్తులో అర్హత సాధించేందుకు తీసుకోవాల్సిన చర్యలు ఏమిటనే వివరాలను కూడా ప్రజలకు తెలియజేయాలని స్థానికులు కోరుతున్నారు.

అభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా చర్యలు
గ్రామానికి అవసరమైన మౌలిక వసతుల కల్పనలో రాజకీయాలకు తావు లేకుండా ప్రజాప్రయోజనాన్ని ప్రాధాన్యంగా చూడాలని గ్రామస్థులు కోరుతున్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులు, సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి గ్రామ అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టాలని అంటున్నారు. పంచాయతీ భవనం వంటి ప్రాథమిక అవసరం విషయంలో జాప్యం జరిగితే దాని ప్రభావం గ్రామ పాలన, ప్రజలకు అందే సేవలపై పడే అవకాశం ఉందని వారు పేర్కొంటున్నారు. ముఖ్యంగా యువతకు విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, క్రీడలు వంటి అవకాశాలు కల్పించడంతో పాటు గ్రామ మౌలిక వసతులపై అధికారులు దృష్టి పెట్టాలని కోరుతున్నారు.



అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలి
పూసూరు గ్రామ పంచాయతీకి ప్రస్తుతం ఉన్న కార్యాలయ పరిస్థితి, ప్రజలకు అందుతున్న సేవలు, శాశ్వత భవనం అవసరం, నిర్మాణానికి అందుబాటులో ఉన్న స్థలం, గతంలో పంపిన ప్రతిపాదనలు, వాటి ప్రస్తుత స్థితిపై సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. పంచాయతీ భవన నిర్మాణానికి అర్హత ఉంటే ప్రతిపాదనలు సిద్ధం చేసి అవసరమైన నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభించాలని వారు కోరుతున్నారు. అర్హత లేకపోతే అందుకు సంబంధించిన కారణాలను స్పష్టంగా వెల్లడించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. “మా గ్రామ పంచాయతీకి సొంత భవనం ఎప్పుడు?” అన్నదే ప్రస్తుతం పూసూరు ప్రజల ప్రధాన ప్రశ్నగా మారింది. ఈ అంశంపై అధికారులు, ప్రజాప్రతినిధులు స్పష్టత ఇవ్వడంతో పాటు గ్రామ అవసరాలకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

కొండపోచమ్మ తల్లిని దర్శించుకున్న యువతరం యూత్ నాయకులు

- భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించిన యువత
- ఆధ్యాత్మికతతో యువతలో ఐక్యత, సేవాభావం పెంపొందించాలి
- కొండపోచమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామాభివృద్ధికి కృషి
- యువతరం యూత్ అధ్యక్షుడు కొమ్ము నరేష్ యాదవ్



నిత్యం నిఘా, గజ్వేల్, అక్టోబర్ 04 :
గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్‌అండ్‌ఆర్ కాలనీ పల్లెపహాడ్ గ్రామానికి చెందిన యువతరం యూత్ నాయకులు ఆదివారం భక్తిశ్రద్ధలతో కొండపోచమ్మ తల్లిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. కొండపోచమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా యువతరం యూత్ అధ్యక్షుడు కొమ్ము నరేష్ యాదవ్ మాట్లాడుతూ యువతలో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు, ఆధ్యాత్మికత ద్వారా ఐక్యతను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. దేవాలయ దర్శనాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు యువతకు మంచి మార్గాన్ని చూపుతాయని పేర్కొన్నారు. భక్తితో పాటు సేవాభావాన్ని అలవర్చుకొని సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాల్లో యువత ముందుండాలని పిలుపునిచ్చారు.కొండపోచమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామంలో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని, యువత మంచి ఆలోచనలతో ముందుకు సాగుతూ గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. యువతరం యూత్ ఆధ్వర్యంలో భవిష్యత్‌లో మరిన్ని ఆధ్యాత్మిక, సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించి యువతను చైతన్యపరిచేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు గుగ్గులోత్ శివకుమార్, ఉపాధ్యక్షులు రుద్రారం రాజు, ప్రధాన కార్యదర్శి ఎర్రబోయిన నాగరాజు, కోశాధికారి దివిటి శ్రీకాంత్, జాయింట్ సెక్రటరీలు గొడుగు శ్రీకాంత్, గూడూరి ప్రశాంత్, కార్యవర్గ సభ్యులు డాకూరి మహిపాల్, సింగరమైన ప్రవీణ్, చిర్ల స్వామి, రాజయ్య, బాబు, దుర్గయ్య, శేఖర్, బిక్షపతి, కృష్ణ, అనిల్, నర్సింలు, యాదగిరి, శేఖర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఫార్చూన్ అవెన్యూ అభివృద్ధికి రూ.88 లక్షలు

నిత్యం నిఘా, నేరేడ్ మెట్, అక్టోబర్ 04 :
యాప్రాల్ డివిజన్–189, కౌకూర్ పరిధిలోని ఫార్చూన్ అవెన్యూ కాలనీలో రూ.88 లక్షల వ్యయంతో రెండు ప్రధాన వీధుల్లో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శుక్రవారం శ్రీకారం చుట్టారు. కాలనీ పెద్దలు, స్థానికుల ఆధ్వర్యంలో పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా మల్కాజ్‌గిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, సామాజిక కార్యకర్త తుడిమెళ్ల మల్లికార్జున్ మాట్లాడుతూ.. కాలనీలో చాలాకాలంగా ఉన్న రోడ్ల సమస్యకు సీసీ రోడ్ల నిర్మాణంతో పరిష్కారం లభించనుందని తెలిపారు. వర్షాకాలంలో రాకపోకలకు ఎదురవుతున్న ఇబ్బందులు తగ్గుతాయని పేర్కొన్నారు.కౌకూర్–యాప్రాల్ ప్రాంత అభివృద్ధికి సహకరిస్తున్న మైనంపల్లి హనుమంత్‌రావుకు, పరిపాలనా పరంగా సహకరిస్తున్న మల్కాజ్‌గిరి జోనల్ కమిషనర్ సాంచిత్ గంగ్వార్‌కు మల్లికార్జున్ కృతజ్ఞతలు తెలిపారు. రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, వీధి దీపాలు, పారిశుద్ధ్యానికి సంబంధించిన సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు.కాలనీ ప్రతినిధులు ఎం. సుధాకర్, పి. సుబ్బారావు, నాగరాజ్‌రావు, పి. భాస్కర్, అబ్దుల్ సలాం, ఖాదర్ హుస్సేన్, సునీల్, గౌతమ్‌రాయ్, జి. మురళి, చంద్రారెడ్డి, సత్యనారాయణ్, టి. నంబియార్, మునిబాబు, సతీష్‌చంద్ర, రవినేష్, వెంకటేశ్వర్లు, ముఖేష్, రాజు, యోగప్రభ, కళాభారతి, వంశీప్రియ, శైలజ, సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ నాయకులు శివరాజ్, మల్లేష్, ఆసిఫుల్లా ఖాన్, సయ్యద్ అస్లాం, శ్రీశైలం యాదవ్, ప్రవీణ్, భరత్, హేమంత్ తదితరులు హాజరయ్యారు.



నిత్యం నిఘా
తెలుగు దినపత్రిక

అయ్యప్ప భక్తులకు అన్నదాన సేవలే లక్ష్యం

- **తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా బొబ్బర్ల సురేష్ కుమార్ ఏకగ్రీవ ఎన్నిక**



నిత్యం నిఘా, శామీర్‌పేట్, అక్టోబర్ 4 : శామీర్‌పేట్ మండలం అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయంలో అఖిల భారతీయ అయ్యప్ప చిన్ముద్ర సేవా ట్రస్టు తెలంగాణ రాష్ట్ర నూతన కమిటీ ఎన్నికల సమావేశం ఆదివారం ఘనంగా నిర్వహించారు. జాతీయ కార్యవర్గ సభ్యులు, గురుస్వాములు, ట్రస్టు ప్రతినిధుల సమక్షంలో జరిగిన ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా బొబ్బర్ల సురేష్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.నూతన కమిటీలో రాష్ట్ర కన్వీనర్‌గా వెంకటేష్ గురుస్వామి, గౌరవాధ్యక్షుడిగా వేణుగోపాల్ రావు, ఉపాధ్యక్షులుగా బూర్ల శ్రీనివాస్, మేడ్చల్ ఉపాధ్యక్షుడిగా ఆకుల వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా గుత్తా చంద్ర శేఖర్ రావు, కోశాధికారిగా పృథ్వి, సంయుక్త కార్యదర్శిగా వెలిది నాగరాజు, ప్రజా సంబంధాల అధికారిగా శేఖర్, జాతీయ ప్రజా సంబంధాల అధికారిగా వెంకగల సాయిలు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా శ్రీపతి నర్సింహాలు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు బొబ్బర్ల సురేష్ కుమార్ మాట్లాడుతూ శబరిమలకు వచ్చే అయ్యప్ప స్వాములు, భక్తులకు నిస్వార్థంగా అన్నదాన సేవలు అందించడమే అఖిల భారతీయ అయ్యప్ప చిన్ముద్ర సేవా ట్రస్టు ప్రధాన లక్ష్యమని తెలిపారు. గత ఏడాది కాలంగా ట్రస్టు ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్నట్లు చెప్పారు.శబరిమలలో ప్రతి నెల అయ్యప్ప ఆలయం తెరిచి ఉండే రోజుల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మండల–మకరవిళక్కు మహోత్సవాల సందర్భంగా నవంబర్ 16 నుంచి జనవరి 20 వరకు సుమారు 65 రోజులపాటు నిరంతరంగా అన్నదాన సేవలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. దేశం నలుమూలల నుంచి శబరిమలకు వచ్చే లక్షలాది మంది అయ్యప్ప భక్తులకు ఈ సేవలు ఎంతో ఉపయోగపడుతున్నాయని తెలిపారు.అన్నదాన సేవలను మరింత విస్తరించేందుకు రాష్ట్రవ్యాప్తంగా అయ్యప్ప భక్తుల సహకారంతో ట్రస్టు కార్యకలాపాలను మరింత బలోపేతం చేస్తామని సురేష్ కుమార్ వెల్లడించారు. కార్యక్రమంలో జాతీయ కార్యవర్గ సభ్యులు, గురుస్వాములు, రాష్ట్ర కమిటీ సభ్యులు, అయ్యప్ప భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా కామారెడ్డి సహారా బాధితుల సంక్షేమ సంఘం ఎన్నిక



నిత్యం నిఘా, నిజామాబాద్ రూరల్ ధర్పల్లి, అక్టోబర్ 4 : కామారెడ్డి స్థానిక గాంధీనగర్ ఆర్య వైశ్య భవనంలో తెలంగాణ సహారా బాధితుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వడ్ల బాలయ్య మరియు ముఖ్య సలహాదారు వేలుపుల బాలరాజు ఆధ్వర్యంలో కామారెడ్డి సహారా బాధితుల సంక్షేమ సంఘాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.సంఘం పదవులకు ఎన్నికైన వారు అధ్యక్షులు: తృప్తి అనిల్‌ప్రధాన కార్యదర్శి: వెన్ను పూర్ణచందర్‌కోషాధికారి: అంకం బాలరాజ్ఉపాధ్యక్షులు: ఈ అశోక్, చింతల రాజేష్, వంగల తులసిదాస్‌మహిళా అధ్యక్షులు: విజయ సహాయ కార్యదర్శులు: ఎం సత్యనారాయణ, మాధవ రెడ్డి, పబ్బ కిరణ్, రాజలింగం ఆర్గనైజింగ్ సెక్రెటరీ: ఏ అశోక్‌కార్యవర్గ సభ్యులు: కొండ భూమయ్య, సిద్ధా గౌడ్ వడ్ల బాలయ్య మాట్లాడుతూ దేశంలోని 13 కోట్ల ఖాతాదారులు మరియు 12 లక్షల కార్యకర్తల సహారా కో ఆపరేటివ్ సంస్థ లో చిక్కుకుపోయిన తమ పెట్టుబడులను రాబట్టడం కోసం మన ఉద్యమాన్ని ఉధృతం చేయవలసిన అవసరం ఆసన్నమైందని అందుకే ప్రతి ఒక్కరు ఉద్యమం పాల్గొని తమ సమస్యలకు పరిష్కారం వచ్చేవరకు మన పోరాటం కొనసాగించాలి అని పిలుపునిచ్చారు అదేవిధంగా సంఘ రాష్ట్ర ముఖ్య సలహా దారులు వేల్పుల బాలరాజు కేంద్ర ప్రభుత్వం వెంటనే సహారా ఆస్తులను జప్తు చేసి ఖాతాదారులకు సత్వరమే చెల్లింపులు చేయాలని సుప్రీం కోర్టు లో సహారా తీర్పుల విచారణ వేగవంతం చేసి ఖాతాదారులకు న్యాయం జరిగే విధంగా వెంటనే తీర్పులు ఇవ్వాలని కోరారు

గజ్వేల్‌లో ఘనంగా అన్నదాన కార్యక్రమం

- **పితృపక్షాల సందర్భంగా వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు**
- **అన్నదానం మహాదానం : నంగునూరి సత్యనారాయణ**
- **పితృపక్షాలలో అన్నదానం మహా పుణ్యం : అయిత సత్యనారాయణ**





నిత్యం నిఘా, గజ్వేల్, అక్టోబర్ 04 : సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని అంగడిపేట ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో ఆదివారం పితృపక్ష అమావాస్యను పురస్కరించుకొని అన్నప్రసాద వితరణ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో, దూబకుంట లక్ష్మి మల్లయ్య – రత్నమాల దంపతులు మరియు వారి కుటుంబ సభ్యుల సౌజన్యంతో ఈ అన్నదానాన్ని ఏర్పాటు చేశారు. కీర్తిశేషులు దూబకుంట కిష్టయ్య – లక్ష్మి, నాగరాజమ్మ, లక్ష్మణ్, రాజేందర్ ల జ్ఞాపకార్థం ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. అన్నదానం మహాదానం: ముఖ్య అతిథులు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొమరవెల్లి ఆలయ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, అయ్యప్ప ఆలయ ప్రధాన కార్యదర్శి అయిత సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దానాలన్నింటిలోకి అన్నదానం మహాదానమని కొనియాడారు. పితృపక్షాల పుణ్యదినాలను పురస్కరించుకొని ఇక్కడ ప్రతిరోజూ అన్నదాన కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. సమాజ సేవలో వాసవి సేవా సమితి మరియు దాతల కుటుంబాలు ఎల్లప్పుడూ ముందుండడం సంతోషకరమని పేర్కొన్నారు. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు ఈ అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రముఖ నాయకులు అత్తెల్లి లక్ష్మయ్య, మల్యాల భద్రయ్య, వెంకటేష్, దొంతుల సత్యనారాయణ, ఉప్పల కృష్ణమూర్తి, దూబకుంట ప్రభాకర్, కైలాస ప్రశాంత్, ఉమేష్, శ్రీహరి, గందే సంతోష్, యాదగిరి తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు, స్థానికులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

వ్యాపార రంగంలో యువత రాణించాలి : గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి

- **మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి : సర్పంచ్ కరుణాకర్ రెడ్డి**
- **దసరా, దీపావళి పండుగలకు ప్రత్యేక ఆఫర్లు : ప్రొప్రైటర్ వినయ్ రెడ్డి**





నిత్యం నిఘా, గజ్వేల్, అక్టోబర్ 04 : యువత కేవలం ఉద్యోగాల వెంటే పడకుండా, స్వయం ఉపాధితో వ్యాపార రంగంలోకి అడుగుపెట్టి రాణించాలని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి పిలుపునిచ్చారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'ఎస్ వి ఫ్యాషన్ డ్రెస్సెస్ మరియు సారీ షాప్' ప్రారంభోత్సవ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ దుకాణాన్ని ఖమ్మంపల్లి సర్పంచ్ కరుణాకర్ రెడ్డి ప్రారంభించగా, ఎమ్మెల్యే నర్సారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మరియు సర్పంచ్ మాట్లాడుతూ రాబోయే దసరా, దీపావళి పండుగలను పురస్కరించుకుని వినియోగదారుల కోసం ఈ షాపులో ప్రత్యేక ఆఫర్లు కల్పిస్తుండటం అభినందనీయమన్నారు. మహిళలకు కావలసిన సరికొత్త ఫ్యాషన్ చీరలు, పంజాబీ డ్రెస్సులు, కుర్తా పైజామాలు వంటి ఆధునిక వస్త్రాలు ఇక్కడ సరసమైన ధరలకే లభిస్తాయని పేర్కొన్నారు. గజ్వేల్ పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, మహిళలు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి సహకారంతో కౌకూర్ అభివృద్ధి దిశగా అడుగులు



నిత్యం నిఘా, నేరేడ్ మెట్, అక్టోబర్ 4 : యాప్రాల్ డివిజన్ పరిధిలోని కౌకూర్ కింది బస్తీ అభివృద్ధికి మరో ముందడుగు పడింది. కింది బస్తీలో వరద నీటి పారుదల పైప్‌లైన్ పనులకు రూ.90 లక్షల నిధులు మంజూరు కావడంతో స్థానిక ప్రజలు, గ్రామ పెద్దలు హర్షం వ్యక్తం చేస్తూ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుకు కృతజ్ఞతలు తెలిపారు.కింది బస్తీ భజన మందిరం వద్ద రెండు అంతస్తుల సామాజిక భవనం నిర్మాణానికి సంబంధించిన అంచనా వ్యయ ప్రక్రియను వేగవంతం చేసేందుకు చర్యలు కొనసాగుతున్నట్లు తెలిపారు. ఈ పనులకు కృషి చేస్తున్న మైనంపల్లి హనుమంతరావుతో పాటు మల్కాజ్‌గిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, సామాజిక కార్యకర్త తుడిమెళ్ల మల్లికార్జున్‌కు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా కౌకూర్–యాప్రాల్ ప్రాంతంలో రూ.9.18 కోట్ల విలువైన పెట్టె కాలువల నిర్మాణ పనులకు నిధులు మంజూరు కావడంలో మైనంపల్లి హనుమంతరావు సహకారం ఉందని స్థానికులు తెలిపారు. అభివృద్ధి పనులకు సహకరిస్తున్న మల్కాజ్‌గిరి జోన్ జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్, ఇంజినీరింగ్ విభాగం పర్యవేక్షక ఇంజినీర్ లక్ష్మణ్, డీఈ పద్మలత, ఏఈ సత్యలక్ష్మి , వర్క్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ తదితర అధికారులకు గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా తుడిమెళ్ల మల్లికార్జున్ మాట్లాడుతూ కౌకూర్–యాప్రాల్ ప్రాంతంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. వరద నీటి పారుదల వ్యవస్థ, పెట్టె కాలువలు, రహదారులు, తాగునీరు తదితర సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారుల దృష్టికి ప్రజా సమస్యలను తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్నామని చెప్పారు.అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయడంతో పాటు కౌకూర్ ప్రాంతంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తామని మల్లికార్జున్ తెలిపారు. మైనంపల్లి హనుమంతరావు సహకారంతో కౌకూర్ ప్రాంత సమగ్ర అభివృద్ధికి కృషి కొనసాగుతుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో అల్లీ మల్లేష్, అల్లీ పండు, అల్లీ సత్యనారాయణ, రూపేష్ కుమార్, శ్రీకాంత్, రాకేష్, కృష్ణ, రాజేష్, భాస్కర్, నరేష్, శ్రవణ్ కుమార్, వాళ్లపు మాధవి, ఆకుల పావని, మొగల కవిత, రాజ్యలక్ష్మి , సత్యమ్మ, భూలక్ష్మి , స్వేత, సోనీ తదితరులు పాల్గొన్నారు.కాంగ్రెస్ నాయకులు శివరాజ్, ఆసిఫుల్ల ఖాన్, శ్రీశైలం యాదవ్, సయ్యద్ అస్లాం, ప్రవీణ్ జాన్, హేమంత్, భారత్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్త కుటుంబాన్ని తల్లోజు ఆచారి పరామర్శ



నిత్యం నిఘా, తలకొండపల్లి, అక్టోబర్ 4 : తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామానికి చెందిన రంగారెడ్డి జిల్లా మైనారిటీ సెల్ మాజీ అధ్యక్షుడు సదక్ అలీని జాతీయ ఓబీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి ఆదివారం పరామర్శించారు. ఇటీవల సదక్ అలీ తల్లి మరణించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో వెల్జాల్ గ్రామంలోని వారి నివాసానికి చేరుకున్న తల్లోజు ఆచారి, సదక్ అలీ కుటుంబ సభ్యులను కలిసి వారిని ఓదార్చారు.మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ, కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.కార్యకర్తలతో భేటీ పరామర్శ అనంతరం తల్లోజు ఆచారి స్థానిక పార్టీ కార్యకర్తలతో సమావేశమై మాట్లాడారు.మండలంలో పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు నీలకంఠం పాండు, గట్టు ఇప్పలపల్లి సర్పంచ్ జీనుకుంట్ల చంద్రశేఖర్, దళిత మోర్చా జిల్లా వైస్ ప్రెసిడెంట్ రాజు, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ పద్మ అనిల్ సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి, వెంకటయ్య, బాలకృష్ణ, ఆరిఫ్,శ్రీశైలం,గణేష్,నర్సింహా,హరికాంత్, రాఘవేంద్రర్ గౌడ్, నాయక్, రవి తదితరులు పాల్గొన్నారు.

నిత్యం నిఘా
తెలుగు దినపత్రిక

24వ వార్డులో ఉచిత వైద్య శిబిరం

- 105 మందికి వైద్య పరీక్షలు





నిత్యం నిఘా, వికారాబాద్, అక్టోబర్ 04 : వికారాబాద్: వికారాబాద్ మున్సిపాలిటీ 24వ వార్డులో కౌన్సిలర్ చిట్యాల రుచిత సాయిచరణ్ రెడ్డి ఆధ్వర్యంలో అపోలో ఆస్పత్రులు, జస్టిస్ కొండ మాధవరెడ్డి ఫౌండేషన్ సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.శిబిరంలో సాధారణ వైద్యం, శస్త్రచికిత్స, కంటి, ఎముకల వైద్యం, స్త్రీ వైద్య విభాగాలకు చెందిన నిపుణులు పాల్గొని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి వైద్య సలహాలు అందించారు. వార్డుకు చెందిన సుమారు 105 మంది శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు.ప్రజలకు వైద్య సేవలను చేరువ చేయాలనే ఉద్దేశంతో శిబిరాన్ని నిర్వహించినట్లు కౌన్సిలర్ రుచిత సాయిచరణ్ రెడ్డి తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు భవిష్యత్తులోనూ ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు.

డాక్టరేట్ సాధించిన మౌనిక కు ఘన సన్మానం.





నిత్యం నిఘా, ఏన్కూరు, అక్టోబర్ 04 : కఠోర శ్రమ, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని నిరూపించిన జువ్వాది మౌనిక కాకతీయ యూనివర్సిటీలో డాక్టరేట్ పట్టాను సాధించిన విషయం తెలిసిందే... విద్యారంగంలో ఏన్కూరు ఆడబిడ్డకు అరుదైన గౌరవం దక్కింది. మౌనిక డాక్టరేట్ అందుకున్న విషయం తెలుసుకున్న బి ఆర్ఎస్ పార్టీ వైరా నియోజకవర్గ నాయకురాలు బానోత్ మనీషా లక్ష్మి మదన్ లాల్ మౌనిక నివాసానికి వెళ్లి శాలువతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మనీషా లక్ష్మి మాట్లాడుతూ.... నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉంటున్నారని ఎన్నో సవాళ్ళను ఎదుర్కొని విద్యారంగంలో అత్యున్నత డాక్టరేట్ ను సాధించటం తల్లిదండ్రులకు, ఈ ప్రాంతానికి గర్వకారణం అని ఆమె ప్రశంసించారు. ఈనాటి యువతలకు ఆమె ఒక రోల్ మోడల్ అని పేర్కొన్నారు. పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు మౌనిక ను అభినందించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ నాయకులు రైలు ,బుల్లయ్య, తల్లిదండ్రులు శివయ్య– పద్మ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ గోవు మాంసం విక్రయంపై అధికారుల దాడి



నిత్యం నిఘా, భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 04 : గోవు మాంసాన్ని అక్రమంగా విక్రయిస్తున్నారన్న సమాచారంతో రెవెన్యూ, పోలీసు అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. ఆదివారం దుమ్ముగూడెం మండలం నర్సాపూర్ గ్రామంలో చేపట్టిన తనిఖీల్లో అక్రమంగా మాంసం విక్రయిస్తున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న కొందరు వ్యక్తులను అధికారులు అదుపులోకి తీసుకున్నారు.అనంతరం వారిని పోలీసులకు అప్పగించి, కేసు నమోదు చేసి తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టారు. పశువులను నిబంధనలకు విరుద్ధంగా తరలించడం, అక్రమంగా వధించడం, మాంసాన్ని విక్రయించడం వంటి చర్యలకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.అక్రమ కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం ప్రజల దృష్టికి వస్తే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని వారు కోరారు.

ఘనంగా ఎండీ ఇమ్రాన్ జన్మదిన వేడుకలు





నిత్యం నిఘా, షాబాద్, అక్టోబర్ 4 : షాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండీ ఇమ్రాన్ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో హాజరై ఇమ్రాన్‌కు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎండీ ఇమ్రాన్ మాట్లాడుతూ తన జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు చూపిన ప్రేమాభిమానాలు ఎప్పటికీ మరువలేనని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

ఓబీసీ మహా గర్జనకు పెద్ద గోల్కొండ నుంచి 200 మంది కాంగ్రెస్ శ్రేణులు - ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్



నిత్యం నిఘా, శంషాబాద్, అక్టోబర్ 4 : ఓబీసీలకు జనాభా ప్రాతిపదికన న్యాయమైన వాటా, హక్కులు కల్పించాలనే డిమాండ్‌తో నిర్వహించిన ఓబీసీ మహా గర్జన బహిరంగ సభకు పెద్దగోల్కొండ గ్రామం నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ ఆదేశాల మేరకు నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో సుమారు 200 మంది సభకు హాజరయ్యారు. శంషాబాద్‌లోని గొల్లపల్లి రోడ్డులో నిర్వహించిన ఈ బహిరంగ సభలో ఓబీసీ హక్కులు, సామాజిక న్యాయం, జనాభా ప్రాతిపదికన తగిన ప్రాతినిధ్యం కల్పించాలనే డిమాండ్లను బలంగా వినిపించారు. ఓబీసీల అభ్యున్నతికి, వారి హక్కుల సాధనకు ఐక్యంగా ముందుకు సాగాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా నాయకులు ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ, ఓబీసీలకు న్యాయమైన వాటా, సముచిత హక్కులు కల్పించాలంటే ప్రతి ఒక్కరూ ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సామాజిక న్యాయం సాధనలో బీసీల ఐక్యత ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఓబీసీలకు జనాభా ప్రాతిపదికన తగిన ప్రాధాన్యత, హక్కులు కల్పించాలనే డిమాండ్‌ను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లేందుకు ఇలాంటి సభలు దోహదపడతాయని అన్నారు. ఓబీసీల సంక్షేమం, అభివృద్ధి, రాజకీయ మరియు సామాజిక ప్రాతినిధ్యం కోసం జరిగే కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ మద్దతుగా నిలవాలని శ్రీకాంత్ గౌడ్ కోరారు. ఓబీసీల హక్కుల సాధన కోసం సంఘటితంగా ముందుకు సాగుతూ, సామాజిక న్యాయం లక్ష్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కే. దేవేందర్, రాజశేఖర్ రెడ్డి, బిక్షపతి, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నర్కుడలో రోడ్డు ప్రమాదం.. టిప్పర్ డ్రైవర్ మృతి



నిత్యం నిఘా, శంషాబాద్, అక్టోబర్ 4 : శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం తెల్లవారు జామున రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. నర్కుడ గ్రామంలోని హనుమాన్ ఆలయం సమీపంలో రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న టిప్పర్ డ్రైవర్‌ను కారు ఢీకొనడంతో తీవ్రంగా గాయపడిన అతను చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబ్‌నగర్ జిల్లా అడ్డాకల్ మండలం రాచాల గ్రామానికి చెందిన గౌని జానకి రెడ్డి టిప్పర్ వాహనాల వ్యాపారం నిర్వహిస్తున్నారు. సుమారు నెల రోజుల క్రితం జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన, ప్రస్తుతం నార్కుడలో నివాసం ఉంటున్న అమిత్ కుమార్ రామ్ (34)ను తన టిప్పర్ వాహనం డ్రైవర్‌గా నియమించుకున్నారు. అక్టోబర్ 3వ తేదీ రాత్రి సుమారు 10 గంటల సమయంలో నిర్మాణ పనుల నిమిత్తం టిప్పర్ వాహనాలను నార్కుడ సమీపంలోని ప్రాంతానికి పంపించారు. అమిత్ కుమార్ రామ్‌తో పాటు మరో డ్రైవర్ కొలేశ్వర్ బుయ్యా కూడా అక్కడికి వెళ్లారు. అక్టోబర్ 4వ తేదీ తెల్లవారు జామున సుమారు 12.30 గంటల సమయంలో అమిత్ కుమార్ రామ్ బాత్రూంకు వెళ్తున్నానని కొలేశ్వర్ బుయ్యాకు చెప్పి సైట్ నుంచి బయటకు వెళ్లాడు. ఈ క్రమంలో నార్కుడ హనుమాన్ ఆలయం ఎదురుగా రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తుండగా, శంషాబాద్ నుంచి షాబాద్ వైపు వెళ్తున్న టి ఎస్ 09ఈజె8128 నంబర్ గల మారుతి స్విఫ్ట్ కారు అతివేగంగా, అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా వచ్చి అమిత్ కుమార్ రామ్‌ను ఢీకొట్టినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రమాదంలో అమిత్ కుమార్ రామ్ తలకు తీవ్ర గాయమైంది. సమాచారం అందుకున్న యజమాని జానకి రెడ్డి వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని 108 అంబులెన్స్ ద్వారా గాయపడిన అమిత్ కుమార్ రామ్‌ను చికిత్స నిమిత్తం ఉస్మానియా జనరల్ ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ అతను మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై జానకి రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు శంషాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శంషాబాద్‌లో దివంగత పట్లోళ్ల ఇంద్రారెడ్డి జయంతి వేడుకలు



నిత్యం నిఘా, శంషాబాద్, అక్టోబర్ 4 : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ హోంమంత్రి, చేవెళ్ల ప్రాంత ప్రజల అభిమాన నాయకుడు దివంగత పట్లోళ్ల ఇంద్రారెడ్డి జయంతి వేడుకలను శంషాబాద్‌లో బీఆర్ఎస్ నాయకులు నిర్వహించారు. పాల్మాకుల గ్రామ పంచాయతీ పరిధిలోని ఇంద్రారెడ్డి విగ్రహానికి బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల కోసం నిరంతరం పనిచేసిన ఇంద్రారెడ్డి రాజకీయ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. చేవెళ్ల నియోజకవర్గ ప్రజలతో ఆయనకు ఉన్న అనుబంధం ఎంతో ప్రత్యేకమైనదని, ప్రజలు ఆయనను తమ కుటుంబ సభ్యుడిగా భావించి నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించారని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జైతెలంగాణ పార్టీని ఏర్పాటు చేసి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఇంద్రారెడ్డి సాగించిన పోరాటం చరిత్రలో నిలిచిపోయిందన్నారు. ప్రజా సమస్యలపై స్పందిస్తూ, అందరికీ అందుబాటులో ఉండే నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు లభించిందని పేర్కొన్నారు. ఇంద్రారెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంతో పాటు ఆయన పాటించిన ప్రజాసేవా మార్గాన్ని నేటి తరం నాయకులు ఆదర్శంగా తీసుకోవాలని కార్తీక్ రెడ్డి సూచించారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్, మురళీధర్ రెడ్డి, శంషాబాద్ 118, 119వ డివిజన్ల బీఆర్ఎస్ అధ్యక్షులు కొలన్ ప్రదీప్ రెడ్డి, కొనమొల్ల శ్రీనివాస్, పెద్దషాపూర్ మాజీ సర్పంచ్ చెక్కల చంద్రశేఖర్, శ్రావణ్ గౌడ్, మంచర్ల శ్రీనివాస్, దీప మల్లేశ్, రాము నాయక్, గౌస్ పాషా తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

చిన్నారులను ఆశీర్వదించిన తల్లోజు ఆచారి

- తలకొండపల్లి మండల అధ్యక్షుడు నీలకంఠం పాండు



నిత్యం నిఘా, తలకొండపల్లి, సెప్టెంబర్ 18 : తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామానికి చెందిన చీపిరి వసంత – స్వామి యాదవ్ దంపతుల చిన్నారులు నందిత, నిఖిల్‌ల పుట్టువెంట్రుకలు, పుట్టుపంచల (పుట్టువెల) కార్యక్రమం మిడ్జిల్ మండలం ఫంక్షన్ హాల్ లో వైభవంగా జరిగింది. ఈ వేడుకకు జాతీయ ఓబీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి, బీజేపీ ముఖ్య నాయకులు ముఖ్య అతిథులుగా హాజరై, చిన్నారులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా తల్లోజు ఆచారితో పాటు పలువురు నేతలు చిన్నారులకు అక్షింతలు వేసి దీర్ఘాయుష్షుతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం వేడుకకు విచ్చేసిన అతిథులను చిన్నారుల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు నీలకంఠం పాండు, గట్టు ఇప్పలపల్లి సర్పంచ్ జీనుకుంట్ల చంద్రశేఖర్, దళిత మోర్చా జిల్లా వైస్ ప్రెసిడెంట్ రాజు, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ పద్మ అనిల్ సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి, వెంకటయ్య, బాలకృష్ణ, ఆరిఫ్, శ్రీశైలం, నర్సింహా,హరికాంత్,రాఘవేంద్రర్ గౌడ్, నాయక్, రవి మరియు యాదవ్ సంఘం నాయకులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

Printed, Published and Owned by Bura Nagesh Goud, on behalf of Amulya Publications & Printers Graphics, Editor - Bura Nagesh Goud, is responsible for news selection under PRB act prgi.gov.in RNI. TGTEL/25/A1665, # 5-11-1014/A, Naim Nagar, Hanamkonda, Warangal, Telangana, India - 506009, Cell : 9441974025, 9440170543 Email:nityamnigha.acs@gmail.com